## ప్రభుత్వ సహకారంతో జీవితాల్లో వెలుగు నింపుకోవాలి

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 21, ఫిబ్రవరి 2023 16 పేజీలు











# రేషన్ కార్డుల.. జాడేదీ?

ఏడేళ్లుగా ఎదురుచూపులు

అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు నిరీక్షణ

సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు


ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : కొత్త రేషన్ కార్డు కోసం చాలా ఏండ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఈ నిరీక్షణ ఎప్పటి వరకు తప్పుతుందోనని అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువగానే ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రేషన్ కార్డు ఆధారంగానే నివాసం, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు, గృహ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ఆరోగ్యశ్రీ పీఎంజేప పథకాలతో వైద్య సౌకర్యాలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ పథకాల ప్రయో జనాలు అందాలంటే పేదలకు రేషన్ కార్డు ఉండాలి. కాగా రేషన్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



# నేటి నుండి టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన

మూడు రోజుల పాటు తనిఖీలు

టీమ్‌లను నియమించిన విద్యాశాఖ అధికారులు



నడిగూడెం, ప్రభాతవార్త : పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో నేటి నుండి మూడు రోజుల పాటు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేయనున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆదేశాల మేరకు 21 నుండి 23 వరకు నియమించిన టీమ్ సభ్యులు ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తారు. ఈ విద్యా సంవత్సరం జూన్‌లోనే ప్రారంభమైంది. నూరు శాతం సిలబస్ పూర్తిగావించి రివిజన్ చేస్తున్నారు. మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ నెల 22 నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన ప్రక్రియను కూడా ప్రారంభించారు. వార్షిక పరీక్ష పేపర్లు 11 నుండి 6కు కుదించిన సంగతి తెలిసిందే. వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాల్లో కూడా ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు మార్పులు చేర్పులు చేసి మోడల్ ప్రశ్నాపత్రాలు బోర్డు వెబ్‌సైట్‌లో ఉంచారు. సదరు ప్రశ్నాపత్రాల ప్రకారం ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 3 నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందుగానే ఇంటర్నల్ మార్కులను పరిశీలించి ఆన్‌లైన్ చేయనున్నాం. 100 మార్కులకు గాను 80 మార్కులతో ఆయా సబ్జెక్టుల వార్షిక పరీక్ష ప్రశ్నాపత్రాలను రూపొందిస్తారు.



# రోడ్డు ప్రమాదంలో తాతా, మనవడు మృతి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తాతా, మనవడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కూచిపూడి తండా శివారులో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువు మండలం రామాంజనేయులు తండాకు చెందిన లకావత్



# అధికారులు సమర్థవంతంగా విచారణ చేయాలి

### తప్పుదారి పట్టిస్తే కఠిన చర్యలు: ఆర్డీఓ

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేసేందుకు వచ్చిన దరఖాస్తులపై నేటి నుంచి విచారణ చేయాలని ఆర్డీఓ బి.చెన్నయ్య



# నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ప్రజావాణిలో అర్జీదారులు అందచేసిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, యస్. మోహన్‌రావులతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తహశీల్దార్లతో అర్జీదారులు చేసుకున్న వివిధ సమస్యలపై అడిగి తెలుసుకొని సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్‌పీ సీఈఓ సురేష్, డిఎఫ్ఓ సతీష్, పిడి కిరణ్ కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డిఈఓ అశోక్, డిఏఓ రామారావు నాయక్, డిహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, పిడి ఐసీడీఎస్ జ్యోతి పద్మ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డుల జాడేదీ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు చిరునామాలు మారినప్పుడు నియమ నిబంధనల మేరకు వాటిని మార్చుకునే అవకాశం ఉంది. అప్పుడే వారికి అక్కడ నివాసం ఉన్నట్టు స్థానికత లభిస్తుంది. దాని ఆధారంగానే వారికి అన్ని పథకాలు దక్కుతాయి. అవి లేకపోతే అధికారులు వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అయితే ప్రభుత్వం 2016 నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. అయితే కొందరికి హుజురాబాద్ ఎలక్షన్ అప్పుడు ఆమోదం పొందాయి. కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. కొత్త దంపతులకు పుట్టిన పిల్లల పేర్లను వారి కుటుంబ సభ్యునిగా రేషన్ కార్డులో చేర్చాల్సి ఉంది. అందుకు సంబంధించిన మీసేవా/ఈ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం వాటిని ఆమోదించడం లేదు. దాని ఫలితంగా వారు సంవత్సరాల తరబడి ఇతర ప్రయోజనాలు మరియు చౌక బియ్యం కోల్పోతున్నారు. పిల్లల వివిధ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ప్రమాదాలు జరిగినప్పుడుఅనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలు లభించక వైద్యం కోసం నిరుపేదలు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని దారిద్ర్య రేఖకు దిగువనున్న బాధితులు వాపోతున్నారు.

# నేటి నుండి టెన్త్ ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి..)**

మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా పరిగణిస్తారు. సీసీఈ విధానం కావడంతో ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-2, ఎఫ్ఎ-3, ఎఫ్ఎ-4 ఆధారంగా మార్కులు నిర్ణయిస్తారు. పాఠశాల స్థాయిలోనే ఆయా సబ్జెక్టుల టీచర్లు నాలుగు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ మార్కులు వేస్తారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వర్క్స్, ఫెయిర్ నోట్స్‌లు ఎఫ్ఎలలో వచ్చిన మార్కులు విద్యార్థులు రాసిన నోట్స్‌లను కూడా టీమ్ సభ్యులు పరిశీలిస్తారు. సబ్జెక్టు టీచర్లు ఫార్మేటివ్ అసెస్‌మెంట్స్‌లో వేసిన మార్కులు సరిగా ఉన్నాయా లేవా అని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఏమైనా పొరపాట్లు ఉంటే సరిచేస్తారు. ఆ తరువాత మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, ఆదర్శ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లోని విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్‌మెంట్ మార్కులను నేటి నుండి 23 వరకు టీమ్ సభ్యులు కేటాయించిన పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేస్తారు. ఒక్కొక్క టీమ్‌లో నలుగురి నుండి ఏడుగురు సభ్యులను నియమించారు. ప్రధానోపాధ్యాయుడు టీమ్ లీడర్‌గా, స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు ఈ బృందాలలో సభ్యులుగా ఉంటారు. ఒక్కొక్క టీమ్‌కు పలు పాఠశాలలను కేటాయించారు. కేటాయించిన పాఠశాలలకు వెళ్లి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్నల్ మార్కులను పరిశీలించాల్సి ఉంటుంది. విద్యార్థులు రాసిన నోట్స్‌లలో వేసిన మార్కులను ఎఫ్ఎలో సాధించిన మార్కులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తప్పులు ఉంటే సరిచేసి మార్చి 1 నుండి 8వ తేదీ వరకు ఇంటర్నల్ మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. గత రెండు, మూడు విద్యా సంవత్సరాలుగా కరోనా కారణంగా విద్యలో వెనుకబడిన వారిని ఈ ఏడాది చదువులో రాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించేలా ఒకవైపు ఉపాధ్యాయులు, మరో వైపు విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు.

**22 నుండి మొదటి ప్రీఫైనల్ పరీక్షలు:**

2022-23 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి విద్యార్థులకు మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. 22న తెలుగు, 23న హిందీ, 24న ఆంగ్లం, 25న గణితం, 27న భౌతిక రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, 28న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. భౌతిక రసాయనశాస్త్రం ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు, జీవశాస్త్రం 11:20 గంటల నుండి 12:50 గంటల వరకు నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం ఏ రోజు పేపర్లు ఆ రోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు మార్కులు తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెండవ ప్రీ ఫైనల్ మార్చిలో నిర్వహించనున్నారు.

# తూనికల్లో తేడాలు..భారీగా మోసాలు

**-బస్తాపై ముద్రణకు,తూకానికి తేడా**

**-పట్టనట్లే ఉన్న తూనికల కొలతల అధికారులు**

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):*




ప్రజల అవసరం, అధికారుల నిర్లక్ష్యం కొందరు బియ్యం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. అక్రమాలకు అలవాటు పడిన కొందరు బియ్యం వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలను సైతం ట్యాంపర్ చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారు. తూనికల కొలతల శాఖ నిబంధనల ప్రకారం ప్రతి బస్తాపై తయారీదారుని చిరునామా,తయారు చేసిన తేదీ, నికర బరువు,బియ్యం ఏ రకానివో వివరంగా ముద్రించాలి. కానీ కొన్ని బ్రాండ్ల మినహా 90శాతం వరకు రకాలపై ఎలాంటి వివరాలు ఉండటంలేదు. ఏజెన్సీ ఏరియాలోని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మండల కేంద్రంలోని కొంతమంది బియ్యం వ్యాపారులు 25కేజీలకు బదులుగా (మిషన్ల ద్వారా)23 కేజీలు మాత్రమే ప్యాకింగ్ చేసి అమ్ముతూ ప్రజలను దోచుకుంటున్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా అక్రమబియ్యం దందా చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మరి కొందరు వ్యాపారులు తమ దుకాణాల్లో రెడిమేడ్ సంచుల్లో బియ్యాన్ని నింపి 25 కేజీల బస్తాలుగా చూపుతూ... ప్రజలకు అమ్ముతున్నారు. బియ్యం షాపులో ప్రజలు బియ్యం కొనాలంటేనే భయపడుతున్నారు. తూనికల్లో తేడాలతో పాటు రేషన్ బియ్యాన్ని మళ్లీ తామే కొనుగోలు చేస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం తదితర ప్రాంతాల్లో బియ్యం సిండికేట్ వ్యాపారులు లక్షల రూపాయలు ఆర్జిస్తూ...సామాన్యుడిని దోచుకుంటున్నారు. అంతేకాకుండా మణుగూరు,పినపాక మండల సరిహద్దుల్లో బీటీపిఎస్ ఉండటం వలన అక్కడ పనులు చేస్తున్న కార్మికులు చేసేది లేక తక్కువ తూకం ఉన్నప్పటికి అవసరాల కొద్ది కొనుగోలు చేసి మోసపోతున్నారు. ఇప్పటికైనా తూనికల కొలతల అధికారులు బియ్యం దుకాణాలతో ఆకస్మిక తనిఖీలు చేసి రైస్ నాణ్యతను,ప్యాకింగ్ అయ్యే సంచులను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తల్లిబిడ్డల సంక్షేమం కోసమే న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**- మండల వైద్యాధికారి కనకం తనూజ**

*చండ్రుగొండ, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త):*



తల్లిబిడ్డల సంరక్షణ కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చండ్రుగొండ మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజ అన్నారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పరీక్షలు చేయించారు. గర్భిణీలకు వైద్యాధికారి కిట్లను అందించారు. ప్రభుత్వం ఆస్పత్రులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆస్పత్రులను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారన్నారు. ముఖ్యంగా గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా అన్ని సౌకర్యాలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించాలని చెపానవరు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునందన్ సాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, స్టాఫ్ నర్సు శంకరమ్మ, కేవీ టీమ్ రేఖన, నీలిమ, ఎల్‌టీ కిరణ్, ఏఎన్ఎంలు, డీఈఓ ప్రశాంత్, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో వెలుగు నింపుకోవాలి

*సూర్యాపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ సహకారం తీసుకొని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, సూర్యాపేట జిల్లా నియోజకవర్గ స్థాయి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క రూపాయ నేరుగా వాళ్లకు చేరవేయడమే కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. అనంతరం లబ్దిదారులకు 77 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి దయానందరాణి, జెడ్పీటీసీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, ఎంపీపీ జీడి బిక్షం, జెడ్పీటీసీ నెమ్మాది బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తాతా, మనవడు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

చిన్నబాలు, ఆయన మనవడు గోపిచంద్‌లు ద్విచక్రవాహనంపై బుదాడ వెళ్తున్న క్రమంలో కూచిపూడి తండా శివారులో రోడ్డును క్రాస్ చేస్తుండగా రామాపురం నుండి వస్తున్న సిమెంట్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నబాలు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలపాలైన గోపిచంద్‌ను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఒకేసారి తాతా మనువడు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వీరి మృతి పట్ల కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# విచారణ అధికారులు సమర్థవంతంగా చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అదేశించారు. సోమవారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని 48వ వార్డుల్లో ఆయా వార్డు పరిధిలో ఈనెల 19 నుండి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించామని అట్టి దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. విచారణాధికారుల బృందాలుగా ఏర్పాటు చేశామని, నేటి నుంచి అధికారులు వచ్చిన దరఖాస్తుల అదారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారన్నారు. విచారణ అధికారులు దరఖాస్తుదారుల వద్దకు వచ్చినప్పుడు అవసరమైన సమాచారం, ధృవీకరణపత్రాలు చూపించాలన్నారు. ముఖ్యంగా ఎస్‌సి,ఎస్‌టి దరఖాస్తుదారులు కుల ధృవీకరణపత్రాలు అందజేయాలని సూచించారు. విచారణ అధికారులు నిష్పక్షపాతంగా సమర్థవంతంగా విచారణ చేపట్టాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన, తప్పుదోవ పట్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి రామకృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కల్పన, మెప్మా బక్కయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త):*

ఎండతీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు రక్షణ చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో వేసవి ఎండదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిచాంరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి నెల నుంచే ఎండలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, ఆస్పత్రుల్లో అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉపాధిహామీ పత కం పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, మందులను ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. మండల, మేజర్ పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల సంరక్షణ చర్యలపై జాగ్రత్తలు తెలియజేయాలని సంక్షేమాధికారికి సూచించారు. మహిళా సమాఖ్యల సమావేశాల్లో వేసవిలో ఆరోగ్య పరిరక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మార్చి 1వ తేదీ నుంచి ప్రధాన కూడళ్లలో మంచినీటి కియోస్కులు ఏర్పాటు చేయాలని, మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని చెప్పారు. మంచినీటి పైపులైన్ లీకేజీలు లేకుండా చూడాలని, లీకేజీలు ఉంటే తక్షణమే మరమ్మతులు చేయించాలన్నారు. డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్ పాల్గొన్నారు.

# అన్ని మతాల పండుగల ప్రాధాన్యతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



*తుంగతుర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:* అన్ని మతాల పండుగలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్బిటేరియన్ చర్చిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. లోక రక్షకుడు, కరుణామయుడు యేసు చెప్పిన మార్గం ప్రపంచానికి ఆదర్శమన్నారు. విభిన్న మతాలు, కులాలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశంలో ప్రజలందరూ పరమత సహనం పాటిస్తూ జీవనం సాగించడం దేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో సీఎస్ఐ చర్చి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న స్వామి వారి కళ్యాణ మండపాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిధిలోని సంగెం గ్రామ సర్పంచ్ ఏశమల్ల సుశీల భర్త ఏశమల్ల సామేల్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడంతో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, స్థానిక ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, పులుసు యాదగిరి, గోపగాని రమేష్‌గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, బీరపూల నారాయణ, తడకమల్ల రవికుమార్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక.. అద్వితీయ వేడుక

*మోతె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



పాఠశాల జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిలేనివి, జీవితంలో చెరగని ముద్ర వేస్తాయి. ఆ మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. నామవారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1998/99 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్‌లోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత విద్యార్థులు అందరూ కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. తమ జీవన స్థితిగతులను చర్చించుకున్నారు. నృత్యాలు చేశారు. తమకు క్రమశిక్షణ, విద్య నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి పూలు, శాలువాలతో సత్కరించి ఆశీస్సులు పొందారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబరీష, యాదగిరి, పూర్వ విద్యార్థులు రాఘవపురం, ఎంపీటీసీ మద్ది మధుసుదన్‌రెడ్డి, పజ్జూరి శ్రీశైలం, కట్ట విజయ్‌కుమార్‌రెడ్డి, కమలాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

*మద్దిరాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని జి. కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ వీడి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశ బోయిన పరుశరాములు కమటం రామస్వామి లంజపల్లి రామచంద్రయ్య కమటం వెంకన్న నరేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సూర్యాపేట జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కన్నా సురాంబా వీరన్న, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గంగవల్లి వెంకట నరసింహారావు, జిలకర చంద్రమౌళి ఉపసర్పంచ్ మురారి జనార్దన్, బొబ్బిలి ఉప్పలయ్య, పులిగిల్ల వెంకన్న, గంగవల్లి రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో సామాన్యుని బతుకు మారలేదు

## పటేల్ రమేష్‌రెడ్డి

*ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, అతని తోత్తు జగదీశ్వర్‌రెడ్డి మాత్రమే బాగుపడ్డారు తప్ప సామాన్యుడి బతుకులు మారలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని నెమ్మికల్ గ్రామంలో 12వ రోజు పాదయాత్రకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత 9 సంవత్సరాలలో జగదీశ్వర్‌రెడ్డి ఏనాడైన రేషన్ కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజలకు అందుతున్నాయా అని మీ ఊరికి వచ్చి చూశాడా అని విమర్శించారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన పాదయాత్ర చేస్తున్నామన్నారు ఆశీర్వదించమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ గోపాల్‌రెడ్డి, స్వామి నాయుడు, షఫీ ఉల్లా, దండా అరవింద్‌రెడ్డి, మల్సూర్ మధుసుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, మర్ల కరుణాకర్‌రెడ్డి, ఎస్కే సైదులు, లక్ష్మీ నర్సు, చంద్రయ్య, షఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు కింద రైతులకు కీలక ఉత్పతుల పంపిణీ

*ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



పంట మార్పిడి కింద నూనె గింజల సాగు చేయడం ద్వారా అధిక ఆదాయంతో పాటు ఆహార భద్రతను సాధించవచ్చని కెవికె సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి బి. లవకుమార్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ ఎస్ మండలంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘంలో కెవికె గడ్డిపల్లి, వారు జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా వేరుశనగ పంట సాగుపై సామూహిక ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు చేయడంలో భాగంగా రైతులకు వేపనూనె ఒక్క లీటర్, క్లోరిపైరిపాస్ 500 ఎంఎల్, కార్బనడిజం, మంకోజెబ్ 500 గ్రామ్స్ పంపిణీ చేసి పంట సాగుపై అవగాహన కల్పించారు. కేవీకే వారు వేరుశనగ రైతులకు అందజేసిన ఉచిత ఉత్పత్తులు డైరెక్టర్లు చెప్పిన వారికే అందజేశారు. తప్ప అసలు పంట వేసిన రైతులకు ఉత్పత్తుల ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. కనీసం ముందస్తు సమాచారం లేకుండా హడావుడిగా సమావేశం ఏర్పాటు చేశారని ఆరోపిస్తున్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



మండలపరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్య క్రమంలో గ్రామపంచాయితీల కార్యదర్శులు, సర్పంచులు, వీవోఏలు, క్షేత్ర సహాయకులకు ట్రెనింగ్ ఎస్‌బిఎం(జి) ఫేస్-2 ఇంప్లిమెంటేషన్, స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్-11 అంశంపై మూడు రోజుల శిక్షణ కార్య క్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ సస్టైన్‌బులిటి, బయో డిగ్రేడబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పీకల్ స్లడ్జ్ మేనేజ్‌మెంట్, గ్రేట్‌వాటర్ మేనేజ్‌మెంట్, విలేజ్ శానిటేషన్ ప్లాన్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి గూడె పు శ్రీనివాస్, ఎంపిడివో శాంతకుమారి, ఎంపివో షేక్ మౌలానా, మండల సర పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అంజి రెడ్డి, ఎంఎటి ట్రైనర్లు సూకల నరేందర్‌రెడ్డి, ఈసి సందీప్, ఎంఐఎస్ హరి, ఏపివో, టిఏలు తదితరులు పాల్గొ న్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు


*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో సోమవారం జనసేన నియోజకవర్గ కార్యనిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జ నసేన క్రియాశీలక సభ్యత్వం వలన ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు, గాయపడినవారికి రూ.50వేలు అంద జేయడం జరుగుతుందన్నారు. నిత్యం వాహనాలలో ప్రయాణం చేసేవారికి క్రియాశీలక సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిచరణ్, మధు, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, నర్సింహ నాయుడు, జహంగీర్, వెంకటేష్, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ కార్యదర్శిపై ఉప సర్పంచ్ ఫిర్యాదు

*మఠంపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన కార్యదర్శి దేవరం శ్రీకాంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్‌జాల కిరణ్‌యాదవ్ సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కా ర్యదర్శి గ్రామంలో జరిగే పలు సంక్షేమ పథకాలు, పంచాయితీ లావా దేవీలలో అవినీతికి పాల్పడుతున్నాడని గ్రామపంచాయితీవార్డు సభ్యులకు, ఉపసర్పంచ్‌కు సమాచారం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్ప డుతున్నాడని విశ్రాంత కార ్యదర్శితో పని చేయించుకుంటూ అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఇట్టి విషయమై ఎంపిడివోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు కార్యదర్శి అవినీతి, అక్రమాలపై వి చారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైభవంగా శివపార్వతుల మహారథోత్సవం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆదిదంపతుల భక్తుల మనోరథాలు నెరవేర్చే మహారథోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మహారథంపై వేంచేసిన ఆదిదంపతులకు రథాంగ పూజ, విశేష అర్చనలు, అభిషేకములు శాస్త్రోక్తంగా జరిగాయి. మేళ తాళములతో భజన కోలాటములతో గ్రామంలోని పురవీధుల్లో శివపార్వతుల మహారథంఊరేగింపు కన్నులపండువగా సాగింది. గ్రామప్రజలంతా మహారథంపై వేంచేసియున్న ఆదిదంపతులను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అడుగడుగునా ఇంటింటికి శివపార్వతులకు పూలు, పండ్లు, ప్రసాదములు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి



కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శివపార్వతుల ఆశీస్సులు

## ప్రజలందరిపై ఉండాలి

### - ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్

మేళ్ళచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త


స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో, తిరుమల తిరుపతి కళ్యాణ మంటపంలో శతచండీ మహాయాగం కార్యక్రమాలలో సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌లకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి ఇద్దరు ఎమ్మెల్యేలు అభిషేక కార్యక్రమాలలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,



ప్రజలంతా ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా గొప్పగా అభివృద్ధి చెందాలని కోరుతూ శివపార్వతులను ప్రార్థించామని అన్నారు. తదుపరి ఎద్దుల పందేలు, ఆటలపోటీలు, అన్నప్రసాద వితరణలు, పలు కార్యక్రమాలలో ఇద్దరు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, వేదపండితులు, జాతర కమిటీల నిర్వాహకులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనార్టీ స్కూల్‌ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులుగా పాఠశాలలో మంచినీరు బోరు పనిచేయకపోవడంతో నీటి సమస్య ఉందని, హాస్టల్ భవనానికి చిన్నచిన్న రిపేర్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత భవన యజమానిని పిలిపించి అతనితో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన బోరుబావిని వేపిస్తామన్నారు. బోరు మోటార్ రిపేర్ అయ్యేంత వరకు మున్సిపాల్టీ నుండి నీటిని పంపిస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వి.సరిత కోరారు. ఆమె సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తొలి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలి ప్రజావాణిలో రెండు దరఖాస్తులు రెవిన్యూ సమస్యలపై, ఒక దరఖాస్తు ఆర్అండ్‌బి సమస్యపై రాగా పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎంపివో విజయకుమారి, మండల విద్యాధికారి శ్రీను నాయక్, వైద్యాధికారులు పున్నా నాగిని, సీతామహాలక్ష్మి, పశు వైద్యాధికారి రవినాయక్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచితంగా బిపి, షుగర్ మందుల పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బిపి, షుగర్‌కు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా మందులపంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాల్టీ వైస్ చైర్మన్ ఎస్.రఘునందన్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా నెలనెల షుగర్, బిపిలకు మందులు పంపిణీ చేస్తుందన్నారు. వైద్యులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. మందులు వాడకపోవడంతో రక్తపోటు, షుగర్ వ్యాధిని అదుపులో ఉండదని తెలిపారు. షుగర్ నియంత్రణ లేకపోతే కలిగే దుష్పరిణామలు గుండెపోటు, పక్షవాతం, కంటిచూపు మందగించడం, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి, రక్తనాళాలు దెబ్బతినడం, పాదాలకు పుండ్లు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.మల్లెల వందన, ఫత్తేపురం సరిత, సిహెచ్‌వో బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, రమాదేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో స్టార్టర్లను తొలగించడం అన్యాయం

తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రైతులు ఆటోస్టార్టర్లను వారికి సమాచారం అందించకుండా తొలగించడం అన్యాయమని, గొర్రెల పెంపకందారుల జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో ఆటోస్టార్టర్లు తొలగించిన రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తెలపకుండా ఆటోమేటిక్ స్టార్టర్లను తీసివేయడంతో వేసిన పంట ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచిత కరెంటు 24 గంటలు రైతులకు ఇస్తున్నామని చెప్పి రైతులకు కరెంటు కోతలు పెడుతున్నారనివారన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పంటకోసం తెచ్చిన అప్పు తీరక ఆత్మహత్య చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తొలగించిన ఆటోస్టార్టర్లను బిగించి రైతులకు నాణ్యమైన కరెంటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కడారి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నీర్మాల యాకయ్య, సోమిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దందాను అరికట్టాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక, భూదందాలను అధికారులు అరికట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు అధికార పార్టీ నాయకులు చేస్తున్న దందాపై ఏ ఒక్కరోజు కూడా ప్రశ్నించలేదని అన్నారు. సబ్బండ వర్గాల ప్రజానీకం గొంతుకై వినిపించడానికి తుంగతుర్తి నియోజకవర్గంలో బిఎస్‌పి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు బిఎస్‌పి పార్టీని ఆదరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో బిఎస్‌పి నియోజకవర్గప్రధాన కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్ర 9వ రోజు వెంకిర్యాల గ్రామంలో జరిగిన సభలో ఆయన మాటాలుడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్‌తో కార్మికులు చేపట్టిన పాదయాత్ర వెంకిర్యాల గ్రామానికి చేరుకున్న సందర్భంగా సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒ 51ని తీసుకువచ్చి మల్టీపర్పస్ విధానం కింద గ్రామ పంచాయతీ కార్మికులపై ఒత్తిడి పెంచడం సరికాదని, వెంటనే జిఒను రద్దు చేయాలన్నారు. కరోనా సమయంలో



ప్రాణాలు తెగించి పనులు చేసిన గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాలు ఆగవని పంచాయతీ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు పాలగుడు భాస్కర్ అన్నారు. ఫిబ్రవరి 12న పాలకుర్తిలో ప్రారంభమైన పాదయాత్ర ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం పాదయాత్ర బీబీనగర్ నుంచి రహీంఖాన్‌గూడెం, రాఘవాపురం, వెంకిర్యాల, మక్త అనంతారం మీదుగా పిల్లాయిపల్లికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వినోద్‌కుమార్, మహేష్‌లతో పాటు పాలగుడు సుదాకర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, పొట్ట యాదమ్మ, బందెల భిక్షం, సిలివేరు రమేష్, గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, కందాడి దేవేందర్‌రెడ్డి, షాహెద, పద్మ, అరుణ, తిరుమల, జ్యోతి, ఎల్లంల సత్యనారాయణ, సయ్యద్ ఉమర్, గ్యార సురేష్, కిరణ్ తదితరులున్నారు.

# కంటి వెలుగుకు అపూర్వ స్పందన : ఎంపిపి సుధాకర్‌గౌడ్

*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, ప్రజల కంటి సమస్యలను నివారించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకంకు అపూర్వ స్పందన లభిస్తుందని ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి సర్పంచు బొర్ర సంతోష రమేష్, ఎంపిటిసి ఎరుకల విజయలక్ష్మీ పాండురంగంగౌడ్, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, వైద్యాధికారి సుప్రియ, పంచాయతీ కార్యదర్శి కె.స్వన్న, యర్కల సుమన్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# శ్రీ లక్ష్మీనర్సింహస్వామి అఖండ జ్యోతికి ఘన స్వాగతం

*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి అఖండ జ్యోతి రథయాత్రకు బీబీనగర్ మండలంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. ముందుగా కొండ మడుగు మెట్టు వద్ద ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీబీనగర్ మండల కేంద్రంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి దంపతులు, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ



శ్రీనివాస్‌గుప్తా దంపతులు రథయాత్రకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండమడుగులో జరిగిన కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచు కడెం లత రాజేష్బఆబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వాకిటి సంజీవరెడ్డి, కేతావత్ అలివేలు, చింతల సుదర్శన్‌రెడ్డి, దేశం శ్రీనివాస్, బాషబోయిన వంఎటయ్య, చీర ఐలయ్య, సంకూరి నాగరాజు, బండారు ఆగమయ్యగౌడ్, బత్తుల శ్రీనివాస్‌గౌడ్, వాకిటి చంద్ర శేఖర్‌రెడ్డి, బీబీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో కాసుల సత్యనారాయణగౌడ్, తిప్పిరి శెట్టి సత్యనారాయణ నేరెళ్లపల్లి ఆంజనేయ శర్మ, అల్వా మోహన్‌రెడ్డి, నారగోని మహేష్‌గౌడ్, ఎండి.దస్తగిరి, బాంబినో మేనేజర్ రఫిక్, వీరేశం, ఎండి.మోసిన్, ఎలుగల నరేందర్, మంగ అశోక్, సుర్వి జంగయ్య తదితరులున్నారు.

# ఘనంగా ఊసా జయంతి

*తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నాయి బ్రాహ్మణసంఘం, తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఊసా జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి, సోమయ్య,శ్రీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నర్సయ్య, సైదులు, వెంకన్న,రాజు, సోమన్న, నరేష్, యాదగిరి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ మోసాలను ప్రజలకు వివరించాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు సిఎం కేసిఆర్ చేస్తున్న మోసాలు, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్‌రెడ్డి అంజయ్య యాదవ్‌లు అన్నారు. తూప్రాన్‌పేట శక్తి కేంద్రం పరిధిలోని ఎల్లగిరి, ఖైతాపురం బూత్ స్థాయిలో కార్నర్ మీటింగ్‌ను సోమవారం తూప్రాన్‌పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రామనగోని శంకర్, దూడల భిక్షం, రిక్కల సుదాకర్‌రెడ్డి, సర్పంచు గుడ్డేటి యాదయ్య, ఉప సర్పంచు మంజుల, వెంకట్‌రెడ్డి, లింగస్వామి, జంగారెడ్డి తదితరులున్నారు.

# ఎమ్మార్పీఎస్ పేరుతో అక్రమ వసూళ్లపై పోలీసుకులు ఫిర్యాదు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ పేరుతో ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తులు పేరు చెప్పుకుని అక్రమంగా వసూళ్లకు పల్పడుతూ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం సిఐ మల్లికార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయ దేవేందర్, బోయ లింగస్వామి, ఊదరి శ్రీనివాస్, ఊదరి నర్సింహ, బద్రి గాలయ్య, బద్రి బాలరాజు తదితరులున్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

*చింతపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం ,అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ,వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.చింతపల్లి మండలంలో కొనసాగుతున్న కాంగ్రెస్ హాథ్‌సే హాథ్ జోడో యాత్రకు భారీ స్పందన లభిస్తోంది. కాంగ్రెస్ నేతలకు ప్రజలు మంగళహారతులతో ,డప్పు చప్పుళ్లతో స్వాగతం పలుకుతున్నారు. మండలంలోని కుర్మపల్లి, సాయిరెడ్డి గూడెం, యం మల్లేపల్లి, కిష్టరాంపల్లి,నర్సింహపురం, రాయిని గూడెం, వర్కల, ఘడియ గౌరారం గ్రామాలలో సోమవారం యాత్ర సాగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే




స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ దొంతం సంజీవరెడ్డి,చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిపివాంకుడవత్ రవికుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, వైస్ ఎంపిపి యాది గౌడ్, సింగిల్ విండో చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాసారం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి ముద్దగోని శేఖర్‌గౌడ్, ఉప్పు శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొండూరులో ఉచిత కంటి వెలుగు శిబిరం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచు బక్క స్వప్న శ్రీనాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా॥చింతకింది కాటంరాజు, డా॥మనిషాలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి వెలుగు శిబిరాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ చంద్రశేఖర్, సత్యనారాయణ, శశికళ, లావణ్య, కమలాకర్, సదా తదితరులున్నారు.



## లబ్దిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యమివ్వాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పేదలకు గూడు కల్పించే ఒదుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు లబ్దిదారుల ఎంపికలో రాజకీయాలకతీతంగా నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గ్రామంలోని డబుల్ బెడ్రూమ్ ఇ ళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండ కిష్టయ్య, నాయకులు దుబ్బ కుమారస్వామి, అన్నెబోయిన కృష్ణ, మారగోని అంజయ్య, బుస్సు మధుసూదన్, అంబాల ప్రవీణ్, చెరుకు రామలింగం, నమ్ముల కిరణ్, చెరుకుపల్లి బాబు, నమ్ముల అనిల్, పంతంగి ప్రణయ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతోనే నిరంతర నిఘా

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నిరంతరం నిఘా ఉంటుందని నార్కెట్‌పల్లి సీఐ కె. శివరాంరెడ్డి అన్నారు. మండలం లోని వట్టిమర్తి గ్రామంలో అదే గ్రామానికి చెందిన సీఐ బూరుగు శ్రీనివాస్ రూ. 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను సోమవారం ఆయన ఎస్ఐ నకిరేకంటి ధర్మాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను కట్టుదిట్టం చేసుకుంటే ఎంతో మేలన్నారు. కెమెరాల ఏర్పాటుతో అవాంఛనీయ సంఘటనలు, చోరీలను నివారించవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు సహకరించిన దాత సీఐ శ్రీనివాస్‌నుఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్‌యాదవ్, పాలకవర్గ సభ్యులు నర్రా రాములమ్మ, మునుగోటి భాగ్యలక్ష్మి, సిరపంగి భాగ్య, నర్రా మాధవరెడ్డి, సిరపంగి గోపాల్, నర్రా వెంకటరెడ్డి, దూదిగామ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు, మందులు అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



కందరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి తోచిన విధంగా సహాయం అందించి ఓ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన జనపాల గోపాల్ గత కొంత కాలంగా కందరాల క్షీణత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు రెండు నెలలకు సరిపడా మందులను గోపాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్, సభ్యులు ప్రకాష్, శివ, చైతన్య, నవీన్, లక్ష్మణ్, మోహత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త




మండలంలోని నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా భోదన చేయగా పలువురు విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా మాన్యత, జిల్లా కలెక్టర్‌గా హరిప్రియ, డీఈవోగా సుష్మిత, డిప్యూటీ డీఈవోగా యశ్వంత్, ఎంఈవోగా శివాని, విద్యాకమిటీ చైర్మన్‌గా మురళి, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాత్రలు పోషించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శేఖర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షంరెడ్డి, శీనయ్య, రవీన, శ్రీరాములు, మల్లిఖార్జున్, అఫ్రోజ్‌బేగం, ధర్మేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఇప్పిం చాలని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ తనయుడు గుత్తా అమిత్ కుమార్‌రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్ కోరారు. వెంటనే స్పందించిన ఆయన గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు సమకూర్చిన స్టడీ మెటీరియల్స్‌ను సోమవారం ట్రస్టు సభ్యులు పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వనమా వెంకటేశ్వర్లు, కర్నాటి ఉప్పల్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, రంగ వెంకటేశ్వర్లు, మేడి ఉపేందర్, ఉయ్యాల నరేష్, వెంకన్న, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఐసిసి సభ్యుడిగా కోమటిరెడ్డి నియామకం పట్ల హర్షం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఆలిండియాఆ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నియమించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## అమరవీరుల ఆశయాలను సాధించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి ఆశయాలను సాధించాలని మండల జెఏసి నాయకులు ఏపూరి సుధీర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు సిరిపురం యాదయ్య వర్ధంతిని స్థానికంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులైనందున వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## ఈ నెల 24 వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ధరఖాస్తులు చేసుకోవాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఈ నెల 24వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులను మహిళల పేరుతో ఉండేలా చూడాలని, మహిళలు లేని పక్షంలో పురుషుల పేరుతో కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని తలెఇపారు. ధరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు మూడు పాస్ ఫోటోలు జతపరచి గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో పంచాయితీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య, విఆర్ఎ గరిషె పారిజాతలకు అందజేయాలని తెలిపారు.

## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని వెంబాయి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈసం శేషయ్య లక్ష్మమ్మల కుమార్తె సరితకు గత ఆరేళ్ల క్రితం మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన అద్దంకి సైదులు అనే వ్యక్తితో వివాహమైంది. కాగా గత రెండు సంవత్సరాల నుండి వీరి మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల భర్తతో గొడవపడి వెంబావి గ్రామానికి వచ్చింది. సోమవారం భర్త సైదులు గ్రామానికి వచ్చి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సరితతో గొడవ పడుతూ కత్తితో చేతులపై, కాళ్లపై దాడి చేశారు. దీంతో ఆమె కేకలు వేయడంతో అక్కడి నుండి పరారయ్యాడు. చికిత్స నిమిత్తం ఆమెను రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఐ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి జెల్లా

కట్టంగూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య కోరారు. సోమవారం ఆయన స్థానిక గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రాన్ని స్థానిక సర్పంచి చెనగోని సతీష్‌గౌడ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేద ప్రజల పక్షాన నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కంటి చూపు లోపించి ఇబ్బంది పడుతున్నటువంటి ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగుతో పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్నటువంటి డాక్టర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కంటి వెలుగు వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మేరి, ధనలక్ష్మి, సంతోష, సునీత తదితరులు పాల్గొన్నారు.

## రోపణలు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

...... జూలూరు ధనలక్ష్మి

దేవరకొండ,ఫిబ్రవరి20,(ప్రభాతవార్త):

తనపై చేసిన ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా అని తాటికోల్ సర్పంచ్ ,రాష్ట్ర మహిళ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఐబి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాటికోల్ గ్రామంలో గత కొద్దిరోజులుగా అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నందుకు తనపై బిఆర్ఎస్ నాయకులు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి సుబాష్ గౌడ్‌లు ఆరోపణలు చేశారని,అవి అవాస్తవమని అన్నారు. ఇది రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని , మీరు అందుకు సిద్ధమా అంటూ ఆమె ప్రశ్నించారు. అనుమతిలేకుండా అభివృద్ధి పనులకంటూ అక్రమంగా ఇసుకతరలించడం,అక్రమాలకు పాల్పడడం వారికే చెల్లిందని అన్నారు. నిజంగా వారు చేది అభివృద్ధిపనులకే అయితే రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలని, అలా కాకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నేను అభ్యంతరం చెబుతున్నానని వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలు అర్థరహితం

మునగాల, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హిందువులపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల సిరిసిల్లలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కాషాయ జెండా పట్టిన వారే హిందువులని, కాషాయ జెండా పట్టకుండా ఇతర పార్టీల జెండాలు పట్టిన వారు హిందువులు కాదని పేర్కొనడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ జాతీయ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ తన స్వలాభం కోసం ఇతర పార్టీల్లోని నాయకుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడడం అమానుషమన్నారు. ప్రాచీన హిందూ దేవాలయాలు, హిందూ సనాతన ధర్మం కోసం పోరాడుతున్న వారిని కించపరిచేలా మాట్లాడిన బండి సంజయ్‌కు ఘోర పరాభవం తప్పదన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



కోదాడ నియోజకవర్గ టియుడబ్ల్యుజెహెచ్ 143 నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు వంగవేటి శ్రీనివాస రావును సోమవారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వంగవీటి శ్రీనివాసరావు గత రెండు దశాబ్దాలుగా పత్రికా రంగంలో ఉంటూ అనేక ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం కలిగే విధంగా కృషి చేశారన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పత్రికలో ప్రచారం చేస్తూ ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేశారన్నారు. పత్రికా రంగంతో పాటు పాటు సామాజిక సేవా రంగాల్లో తన వంతు కృషి చేసి గుర్తింపు పొందారన్నారు. జర్నలిస్టు యూనియన్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికవడం అభినంద నీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం వంగవేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో పత్రికా రంగంలో సామాజిక సేవా రంగంలో తన వంతు కృషి చేస్తున్నానన్నారు. తనను అభి నందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదంశెట్టి శ్రీనివాస రావు, చారుగండ్ల రాజశేఖర్, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, ఒరు గంటి కిట్టు, యాదా సుధాకర్, రంగా ముత్తేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, కనుమర్లపూడి నర్సింహారావు, పత్తి నరేందర్, గుడుగుంట్ల సాయి, బండారు శ్రీనివాసరావు, కాళంగి వెంకటేశ్వర్లు, కందిబండ శ్రీనివాసరావు, రంగా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు తరలిన కార్మికులు

నడిగూడెం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు మండలంలోని పలువురు గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం తరలివెళ్లారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా మండలం లోని కార్మికులు 10 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి పాద యాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయ కుండా, వేత నాలను పెంచకుండా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకుండా ఇబ్బందు లకు గురి చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. నాగరాజు, వెంకన్న, మధుసూదన్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతోనే గ్రామాభివృద్ధి: సర్పంచ్ మోతీలాల్

పాలకవీడు, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సుమారు కోటి రూపాయల వ్యయంతో బెట్టెతండా గ్రామపంచాయితీలో అభివృద్ధి పనులు జరిగాయని గ్రామ సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్ అన్నారు. సోమవారం గ్రామంలో ఎంపి ఉత్తమ్ చొరవతో ఈజీఎస్ నుండి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ అభివృద్ధిప్రదాతగా పేరొ ందిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో బెట్టెతండా, పాడ్యాతండాలలో వీధి వీధినా నూరు శాతం సీసీ రోడ్లు, డ్రైనేజిలు, లింకు రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ఉత్తమ్‌కు గిరిజన తండాల అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధి వెల్లడవుతుందన్నారు. నిధుల మంజూరుపై గిరిజన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాలోతు హతీరాం, గ్రామ కార్యదర్శి లక్ష్మి, నాయకులు బండావత్ శివాజి, కిషన్, శ్రీను, నాగేందర్, మంగీలాల్, విక్రం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా సివిల్ సర్వీస్ కబడ్డి కెప్టెన్‌గా నాగేశ్వరరావు ఎంపిక

నడిగూడెం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



ఆలిండియా సివిల్ సర్వీస్ కబడ్డి తెలంగాణ టీమ్ కెప్టెన్‌గా మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన పల్లపు నాగేశ్వరరావు ఎంపికయ్యారు. మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో ఆయన పిఇటిగా పని చేస్తున్నారు. ఈ నెల 20 నుండి 24 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో జరిగే ఆలిండియా సివిల్ సర్వీస్ కబడ్డి టోర్నమెంట్‌లో తెలంగాణ తరపున ఆయన కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. తనకు ఈ అవకాశం రావడం ఎంతో స ంతోషంగా ఉందన్నారు. కెప్టెన్‌గా తన వంతు బాధ్యతలను నిర్వర్తించి గెలుపుకు పోరాడుతానన్నారు. ఆయన ఎంపిక పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, పిఇటిలు హర్షం వ్యక్తం చేశారు.

## నిందితుడి అరెస్టు

మునగాల, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



హత్య కేసులో నిందితుడిని సోమవారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నేలమర్రి గ్రామ శివారులో జరిగిన హత్య కేసులో నిందితుడు అయిన బచ్చలకూరి సంజీవ్‌ను సోమవారం అదుపులోకి తీసుకుని కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన బచ్చలకూరి మదార్‌ను తన పిన్నామ అయిన బచ్చలకూరి రామానుజమ్మతో సన్నిహితంగా ఉంటున్నాడని, దీనిపై మదార్‌ను గతంలో పలుమార్లు మందలించినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విషయాన్ని మనస్సులో పెట్టుకుని ఇంటి వద్ద మదార్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసినప్పటికీ వీలు కాకపోవడంతో అదే రోజు సాయంత్రం మరోమారు ఇంటి వెనుకగా వస్తున్న మదార్‌పై సంజీవ్ కర్రతో బలంగా దాడి చేశాడన్నారు. తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ హైద్రాబాద్‌లో మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ఆంజనేయులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన పప్పుల రామయ్య జ్ఞాపకార్థం భార్య వెంకటమ్మ రూ. 25 వేలు సోమవారం విరాళంగా అందజేసినట్లు శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారుడు పసుపులేటి భిక్షం తెలిపారు. దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొరట్ల తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)



అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పదని, రక్తదానంతో ఒకరి ప్రాణాలు కాపాడవచ్చని ఎబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు. పట్టణం లోని విజయ హాస్పిటల్‌లో కొమరబండకు చెందిన సిద్దెల గురవమ్మకు అత్యవసరం ఎ పాజిటివ్ బ్లడ్ అవసరమని వైద్యులు తెలపగడంతో ఎ బిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులైన కొమరబండ గ్రామానికి చెందిన చంటి వారికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎబిఎం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఎ బిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ పెట్టి రెండు సంవత్సరాలులో 100 మందికి రక్తం అందించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ట్రస్టు ద్వారా ఎంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. అనంతరం రక్తదాతను శాలువా, అంబేద్కర్ చిత్రపటం బహుకరించారు. ఈ కార్య క్రమంలో గ్రూప్ సభ్యులు తమలపాకుల లక్ష్మీనారాయణ, బత్తుల ఉపేందర్, సిద్దెల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

అనంతగిరి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)

గ్రామీణ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ నివారణకు తెలంగాణ ప్రభుత్వం నేతృత్వంలో పూర్తిగా ఉచితంగా మంజూ రైన మందులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పేద ప్రజలు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల పూర్తి అవగాహనతో పరిసరాలతను పరిశుభ్రంగా చూసుకోవాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ పేద ప్రజల కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం కింద చేపట్టిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం (సిడిపి) కింద మంజూరు చేసిన పనుల్లో 2017-18 సంవత్సరం నుండి పెండింగ్‌లో నున్న పనులు, నర్సరీలు, పోడు భూములపై మండలాలవారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నియోజకవర్గ అభివృద్ధినిధులతో ఆయా శాసనసభ్యులు, ఎంఎల్‌సిలు ప్రతి పాదించిన పనులు మంజూరు చేసిఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలని, నిర్మాణంలో ప్రగతిలోఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు, వినియోగిత ధృవీకరణ చేసి వెంటనే పంపించాలని ఆయన ఆదేశించారు. ఎంపిడిఓలు పనులు జరుగుతున్న ప్రదేశాలు పర్యటించి పనులను పర్యవేక్షించాలని, ప్రతి బుధవారం సమావేశం నిర్వహించి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో సమీక్షించాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో సమీక్షించనున్న దృష్ట్యా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించవద్దన్నారు. వచ్చే హరితహారం కార్యక్రమంకు నర్సరీ లల్లో మొక్కలు సిద్ధం చేయాలన్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలు గ్రామాలను విభజించుకొని నర్సరీలు సందర్శించాలని, సమస్యలు వుంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లో మొక్కలు పెంచడం ఆలస్యం అయితే తక్కువ సమయంలో పెరిగే మొక్కలు పెంచడం చేయాలని అన్నారుగత సంవత్సరం లో నాటిన మొక్కలు ఎండి పోకుండా వాటరింగ్ చేయాలని, మొక్కల రక్షణకు అన్ని చర్యలు





తీసుకోవాలని అన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆయన ఆదేశించారు. ప్రతి శుక్రవారం వాటరింగ్‌డే గా మొక్కలకు నీరు పోసి ఫోటో లు వాట్సప్ లో పెట్టాలన్నారు. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం కింద పనులకు ఎస్టిమేట్స్ జనరేట్ చేయాలన్నారు. ఉపాధి పనులకు కూలీల సంఖ్య తక్కువగా వుందని, ఎక్కువ సంఖ్యలో కూలీలకు పనులు కల్పించాలని, ఎంపిడిఓ లు చొరవ తీసుకోవాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కింద చేపట్టిన పనులు కేంద్ర బృందం పర్యటన సందర్భంగా పరిశీలించి సూచించిన ఆదేశాలు పాటించాలని, పనులు చేపట్టే చోట పనుల వివరాలతో వర్క్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలన్నారు. సి.సి.రోడ్లు, మన ఊరు మన బడి కార్యక్రమం లో 20 లక్షలు పై బడిన పనులు ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి బాలశౌరి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి కుట్రలు

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రంగా విమర్శించారు. సోమవారం మండలంలోని దుగినవెల్లి, ముత్యాలమ్మగూడెం తదిరత గ్రామపంచాయతీలలో రూ.75లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న సిఎం కెసిఆర్‌కు దేశవ్యాప్తంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. దేశంలో తెలంగాణ ఒక రోల్‌మోడల్‌గా అభివృద్ధి చేస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ సంస్థల ద్వారా దాడులు చేస్తుందని విమర్శించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి భంగపాటు తప్పదన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సిసి రోడ్లకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,



ప్రారంభోత్సవాలు చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, సర్పంచి వనం సైదమ్మదుర్గయ్య, మల్లెబోయిన శ్రీలతకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లెవీ బియ్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ చేయాలి

*డిండి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



లెవీధాన్యంను త్వరితగతిన మిల్లింగ్ చేయాలని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ ఆదేశించారు. సోమవారం ఆయన డిండిలోని రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈసందర్భంగా రఘునందన్ మాట్లాడుతూకొన్ని మిల్లుల్లో ధాన్యంను భద్రంగా పెటు ట్కోవడంలో మిల్లర్లు అశ్రద్ధగా ఉన్నారని, ఆ అలసత్వం వీడాలని స్పష్టం చేశారు. ధాన్యం నల్ల బారేదాక ఎండకు, వానకు పెట్టడం వంటి సంఘటనల్లో మిల్లులకు అనుమతులు నిరాకరించడం జరుగుతుందన్నారు. ఎంత ధాన్యం మిల్లింగ్ అయ్యింది, ఎంత సీఎమ్ఆర్ బియ్యం ఎగుమతి అయ్యింది అన్న విషయాలను రికార్డులు పరిశీలించి తెలుసుకున్నారు.

# విద్యార్థుల అల్పాహారాన్ని పరిశీలించిన ఎంపిపి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*

విద్యార్థులకు నాణ్యమై అల్పాహారాన్ని అందించాలని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్తానిక కొండ మల్లేపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్నాక్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండా అల్పాహారం అందించాలని, అదేవిదంగా నాణ్యతతో ఉండాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణతో శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మంగ్యానాయక్, సేవానాక్, ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్ , మహేందర్, కార్తీక్, అంజి ,నాగేంద్ర, పిల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

జాతీయ చేనేత దినోత్సవం 07.08.2023 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ అవార్డులు చేనేత కళా కారులకు చేనేత డిజైనర్లు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతలు ఆధారంగా ఇవ్వడం జరుగుతుందని చేనేత, జౌళిశాఖ జిల్లా సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. . అవార్డ్ గ్రహీత కు 25000 రూ. నగదు, చేనేత శాలువా, మెమెంటో మరియు సర్టిఫికేట్ తో సత్కరించును. 31.12.2022 నాటికి 30 సంవత్సరముల వయస్సు నుండి 10 సంవత్సరముల అనుభవం ఉండవలెను. 31.12.2022 నాటికి 25 సంవత్సరముల వయస్సు నిండి 5 సంవత్సరముల అనుభవంపై అర్హతలు కలిగిన వారు నిర్ణీత తేదీ లోపు దరఖాస్తు లను సమర్పించాలన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాలనుండి పిర్యాదుదారులు 55 ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూసమస్యలపై, ఆసరాపెన్షన్లు, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈసమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడియం.శ్రీనివాసులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

## .... సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్

*దేవరకొండ, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:*




దేవరకొండ నియోజకవరనగ పరిధిలో ఏఎంఆర్‌పి ప్రాజెక్టు , డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ల భూసేకరణ వేగవంతం చేయాలని జల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్రకుమార్, అటవి శాఖ అధికారులతో తో కలిసి నియోజకవర్గ పరిధిలో ఏఎంఆర్‌పి ప్రాజెక్టు , డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ల భూసేకరణ, ఆర్అండ్ ఆర్ పోడు భూములపై సమీక్ష నిర్వహించారు. భూసేకరణ వేగవంతం చేయాలని, అదేవిదంగా భూనిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు చేయాలని, ఆర్అండ్ ఆర్ పనలు త్వరగా పూరినత చేయాలని ఆదేశించారు. అనంతరం పోడు భూములపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బాస్కర్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, రెవెన్యూ , అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: బిఎల్అర్

<u>మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

నిడమనూర్ మండలం వెంకట్‌నగర్ వద్ద ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అటో బోల్తాపడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన 10మంది కూలీలు పుచ్చకాయలు కోసేందుకు అటోలో వెళ్తుండగా ఎదురుగా ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి బోల్తాపడడంతో 8మంది గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా అందులో 4గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఘటన విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) ఏరియా అసుపత్రికి వెళ్లి ప్రమాద తీరు అడిగి తెలుసుకున్నారు. క్షతగ్రాతులకు మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్లను



కోరారు. తీవ్ర గాయాలైన వారిని పట్టణంలోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

<u>మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

అకర్షనీయమైన ప్రచారాలతో హోరెత్తిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అందుకు అనుగుణంగా అవసరమైన పాఠశాలల నిర్వహణ, విద్యనందించడంలో విఫలమయ్యారని, ఫీజులను దండిగా వసూలు చేస్తున్నారని బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం ప్రైవేట్ పాఠశాలలో చదివే బిసి విద్యార్థులకు 50శాతం రాయితీ కల్పించడంతో పాటు విద్యావ్యాపారాన్ని నియంత్రించి పేదలకు మెరుగైన విద్యనందించేలా యాజమాన్యాలు కృషి చేసేలా చర్యలు చేపట్టాలని అర్డీఓ బి.చెన్నయ్యకు వినతిపత్రాన్ని



అందజేశారు. అయన వెంట సంఘ నాయకులు మహేష్, అజయ్, ఇంద్రాచారి, యుగేందర్, నాగేందర్,భరత్ తదిరతులు పాల్గొన్నారు.

# చింతరెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన గులాబి శ్రేణులు

<u>మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులుగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేపట్టే కార్యక్రమానికి మిర్యాలగూడ పట్టణ, మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గులాభి శ్రేణులు భారీగా నల్లగొండ తరలివెళ్లాయి. ప్రమాణ స్వీకారం సందర్భంగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తూ మిర్యాలగూడ పట్టణంలో భారీ ప్లెక్సిలు, హోర్డింగ్‌లతో గులాభిమయంగా మారింది. నియోజకవర్గ వ్యాప్తంగా మండల, గ్రామ పార్టీ భాధ్యులతో పాటు రైతుబంధు సమితి ప్రతినిధులు సమిష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్వచ్చందంగా తరలివెళ్లారు. రైతు నాయకుడిగా రైతుల కోసం పోరాడే చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై అభిమానంతో పార్టీ కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీగా ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించి చింతరెడ్డి జిందాబాద్, ఎమ్మెల్యే భాస్కర్‌రావు జిందాబాద్ అంటూ నినదించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పాటు తరలివెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ నాయకులు వింజం శ్రీధర్, మదార్‌బాబా, చిరుమాళ్ల వేణుగోపాల్‌రావు(వేణు), మాజీ ఎఎంసి డైరెక్టర్ పులి జగదీష్, గడగోజు ఏడుకొండలు, సర్పంచులు భోగబోయిన రాజుయాదవ్,శంకర్‌నాయక్‌తో పాటు శ్రీకాంత్‌రెడ్డి, సైదానాయక్, మల్లికంటి రేయిణుబాబు తదితరులున్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాల్ని పెంపొందిస్తాయి: సిఐ రాఘవేంద్ర

<u>మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదానంలో ఈనెల 20 నుండి ప్రీమియర్ లీగ్-2023 జిల్లా క్రికెట్ పోటీలను సోమవారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ శారీర దారుఢ్యంతో పాటు స్నేహసంబంధాల్ని పెంపొందిస్తాయని మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర అన్నారు. క్రికెట్ క్రీడకు విశేష అదరణ పెరిగిందని, క్రీడాకారులు నైపుణ్యంతో అడి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. అంతకు ముందు క్రీడాకారులను నిర్వాహకులు మహమ్మద్ అతిఫ్ పరిచయం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుమారు 32 జట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, నిర్వాహకులు నిర్ధేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్రీడాకారులు వ్యవహరించాలన్నారు. ఎస్ఎస్ ఇన్‌ఫ్రా ఎస్‌కె సాధిక్ సారథ్యంలో ప్రథమ బహుమతి-రూ.60వేలు, కప్,



ద్వితీయ బహుమతి రూ.30వేలు, కప్, ప్రేమస్ జ్యూయలర్స్ యజమాని ఎస్‌కె అక్రమ్, దాత షరీఫ్, అర్గనైజర్లు జీయా, లాల్లు, రవ్లూ, సోను, అబ్రార్, ఇర్ఫాన్, అనస్‌తో పట్టణ యూత్ ఉపాధ్యక్షులు ఎర్రమాళ్ల దినేష్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# అయూష్మాన్ భారత్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

<u>త్రిపురారం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందించేందుకు రూపొందించిన అయూష్మాన్ భారత్ పథకంలో అర్హులైన వారందరు ఉచితంగా హెల్త్‌కార్డులు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని అరోగ్యమిత్ర చిన్నబోయిన సుజాత తెలిపారు. సోమవారం స్థానికంగా అమె మాట్లాడుతూ 5లక్షల విలువైన ఉచిత వైద్యాన్ని ప్రభుత్వ అసుపత్రిలో ఈ పథకం కింద పొందేందుకు లబ్దిదారులు అహారభద్రత కార్డుతో పాటు అదార్ లింక్ అయిన ఫోన్‌నెంబర్‌తో సంప్రదించాలన్నారు. అదనపు సమాచారం కొరకు సెల్: 9492188564ను సంప్రదించాలన్నారు.

# నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

<u>త్రిపురారం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్దిదారులకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈనెల 21న ఉదయం 10:30గంటలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ కెసి ప్రమీల తెలిపారు. సోమవారం అమె మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ చేతులమీదుగా చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరుకావాలన్నారు. పథకంలో లబ్దిపొందిన వారు నిర్ణీత సమయానికి చెక్కులు పొందేందుకు హాజరుకావాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది: కుందూరు జానారెడ్డి

<u>హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 20:</u>



గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృదినఓద తప్ప ఈతొమ్మిది సంవత్సరాల బీఅర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు మాత్రమే ఉన్నాయని, ఇప్పటి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క ఇళ్లు ఇచ్చిన దాఖలు లేవన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నిరుద్యోగులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చి, ఉద్యోగాలు ఇవ్వకుండా రెండో సారి నిరుద్యోగ బతి ఇస్తామని చెప్పి వారికి మొండిచేయి చూపారన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింత చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, జూపల్లి శ్రీనివాస్, వెంపటి శ్రీనివాస్, కృష్ణనాయక్, గౌని రాజారమేష్‌యాదవ్, మజహార్ మొయినుద్దీన్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, నామని సుధాకర్, నకిరేకంటి సైదులు, గోవిందు, గోపిశెట్టి శేఖర్, చాపల వెంకన్న, మల్లేష్, సాయి, గోపి, లాలునాయక్, సైదులు, మహేష్, సైదాచారి, యాదయ్య, నరేష్, కోటి, సైదులు, రవి, వసంత్‌కుమార్, బొంగరాల ఏసురాజు, సాజిద్, అనంద్, రాంరెడ్డి, రమేష్, రోశయ్య, సైదులు, సైఓమయ్య, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ అధికారులు సమర్ధవంతంగా చేయాలి

## -తప్పుదారి పట్టిస్తే కఠిన చర్యలు: అర్డీఓ

<u>మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త</u>

పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక చేసేందుకు వచ్చిన దరఖాస్తులపై నేటి నుంచి విచారణ చేయాలని అర్డీఓ బి.చెన్నయ్య అదేశించారు. సోమవారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలోని 48వ వార్డుల్లో అయా వార్డు పరిధిలో ఈనెల 19 నుండి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించామని అట్టి దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. విచారణాధికారుల బృందాలుగా ఏర్పాటు చేశామని, నేటి నుంచి అధికారులు వచ్చిన దరఖాస్తుల అదారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారన్నారు. విచారణ అధికారులు దరఖాస్తుదారుల వద్దకు వచ్చినప్పుడు అవసరమైన సమాచారం, ధృవీకరణపత్రాలు చూపించాలన్నారు. ముఖ్యంగా ఎస్‌సి,ఎస్‌టి దరఖాస్తుదారులు కుల ధృవీకరణపత్రాలు అందజేయాలని సూచించారు. విచారణ అధికారులు నిష్పక్షపాతంగా సమర్ధవంతంగా విచారణ చేపట్టాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన, తప్పుదోవ పట్టంచిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో డిటి రామకృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కల్పన, మెప్మా బక్కయ్య, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ చూపిన బాటలో నడవాలిః ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 20ః*

శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడవాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్వర్యంలో నిర్వహించిన 294వ సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూజలు చేసి జెండా ఎగురవేసి , బోగ్ బండార్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల ఉద్దరణ కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి మరువలేనిదని , భావితరాలకు అయన జీవితం అదర్శమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, కెవీ రామారావు, మన్నెం రంజిత్‌యాదవ్, రావుల చినబిక్షం, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, కిరణ్‌నాయక్, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతకాయల చంద్రకళవెంకటేశ్వర్లు, అల్లి పెద్దిరాజు,



లక్ష్మణ్‌నాయక్, కొట్టాల శ్రీను, గిరిజన సేవా సంఘం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 20ః*

అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ స్వయంభూ సోమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం, జాతర సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి నల్లగొండ 50వేలు, రెండవ బహుమతి రంగారెడ్డి 40వేలు, మూడవ బహుమతి హైదరాబాద్ 30వేలు, నాల్గవ బహుమతి రంగారెడ్డి సోషల్ వెల్‌ఫేర్





20వేలు, ఐదవ బహుమతి ఖమ్మం 15వేలు, అరవ బహుమతి సూర్యాపేట 10వేలు, 7వ బహుమతి ములుగు 5వేలు, 8వ బహుమతి వరంగల్ ఏకలవ్య 5వేల రూపాయలను గెలుచుకున్నట్లు అలయ కమిటీ చైర్మన్ రాయబోయిన రామలింగయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, అన్వర్‌పాషా, యడవల్లి రాంబాబు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పశువైద్యాధికారి మృతి

*వేములపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన విశ్రాంత పశువైద్యాధికారి పల్లె లక్ష్మారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. మృతదేహానికి రావులపెంట గ్రామపంచాయతీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి నంద్యాల శ్రీరాంరెడ్డి నివాళుర్పించి కుటంబానికి ప్రగాఢ సానూభూతిని తెలియజేశారు. మృతుని అంత్య క్రియలకు వచ్చినటు వంటి బంధువులకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సహకారంతో ఏర్పాటు చేసిన భోజనాలను స్థానిక నాయకులు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చందనబోయిన చంద్రయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందుల చిన్ననాగిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తరి సైదులు, ఎసీ స సెల్ మండల నాయకులు కత్తుల సైదులు, ఎస్సీ సెల్ మండల నాయకులు కత్తులు సైదులు, వార్డు సభ్యులు శీలం సైదులు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్టార్టర్లను తొలగించడం సరైందికాదు - సిపిఐ కార్యదర్శి పోకల

*గరిడేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

వ్యవసాయానికి ఉపయోగించే కరెంటు సరఫరా కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం సరైందికాదని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయనికి ఉపయోగించే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రైతులు తమ పొలాల వద్ద ఉన్న మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటుచేసుకున్నారని తెలిపారు. 24గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం వాస్తవంగా రోజుకు తొమ్మిది, పది గం టలు కూడా ఇవ్వటం లేదన్నారు. అది కూడా ఎన్నిసార్లు పోయి వస్తుందో అందరికి తెలిసిన విషయమేనన్నారు. ఇటువంటి పరిస్థితులలో కరెంటు సరఫరా కోసం ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటుచేసుకోకపోతే రైతులు రాత్రి, పగలు కూడా మోటార్ల వద్దనే పడుకోవాల్సి వస్తుందన్నారు. రాత్రిపూట పొలాల వద్ద పాములు కరిచి, కరెంటు షాక్ తగిలి రైతులు చనిపోయే ప్రమాదం ఉందని రైతుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.




ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడితే రైతుల పక్షాన సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, ఎడ్ల అంజన్‌రెడ్డి, చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, ప్రధాని సైదులు, పంగ సైదులు, మెండే లింగరాజు, వెంకన్న, ముండ్ల కోటయ్య పాల్గొన్నారు.

## కంటివెలుగు శిభిరాల ఆకస్మిక తనిఖి

*చింతపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

కంటివెలుగు శిభిరాలకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని డిప్యూటి డిఎంహెచ్‌ఓ కృష్ణకుమారి సంబందిత అధికారులను ఆదేశించారు. చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు శిభిరాలను ఆమె ఆకస్మికంగా తనిఖి చేశారు. శిభిరాలకు వచ్చే రోగులకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. అదేవిదంగా గడపగడపకూ వెళ్లి వైద్య సిబ్బంది కంటి వెలుగు శిభిరాలపై ప్రజలకు అవగాహన కలిపించాలన్నారు.తనిఖిలో వారివెంట మాల్ ప్రాథమిక వైద్యాధికారి



వంశికృష్ణ ,హెచ్‌ఇవో వెంకట చారి, క్యాంప్ ఆఫీసర్ శుభశ్రీ, ఆప్తోమెజిస్ట్ రజిత, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది, ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

*త్రిపురారం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



మండలంలోని డొంకతండాలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ధనావత్ రాజు కుటుంబాన్ని నిడమనూర్ ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సోమవారం పరామర్శించారు. మృతదేహంపై పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజు మృతి పార్టీకి తీరని లోటని, అయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదే విధంగా పిఎసిఎస్ డైరెక్టర్ పాతులోతు లక్మా మాతృమూర్తి బోడి అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. అయన వెంట డిసిసిబి డైరెక్టర్ జయరాంనాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూళిపాల రామచంద్రయ్య, సర ్పంచులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సుశీల్‌నాయక్, హన్మంతునాయక్‌తో పాటు నాయకులు రాయనబోయిన వెంకన్నయాదవ్, జయరాంనాయక్‌లున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యువనేత సిద్ధార్థ

*మాడ్గులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని అంబేద్కర్(32) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. అంబేద్కర్ ఆరోగ్యం పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదివారం మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య తల్లితోపాటు మేనకోడలు ఉన్నారు. అంబేద్కర్ మరణ వార్త తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువనేత ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డిలతో కలిసి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కత్తి కనకారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, ఏరెడ్ల అంజిరెడ్డి, చింతమల్ల ఆనంద్‌కుమార్, వల్లపుదాసు జనార్ధన్, బొప్పని శ్రీనివాస్, షేక్ సర్ధార్, షేక్ రహీం, వల్లెపు వీరన్న, చింతమల్ల రామయ్య, వల్లపుదాసు రవి, బొప్పని జానయ్య, వేముల కాశయ్య , వల్లపుదాసు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మృతదేహానికి నివాళులర్పించిన బిఎల్ఆర్

*మాడ్గులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని అంబేద్కర్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్ సోమవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, గమిని నిరంజన్, బొప్పని లక్ష్మయ్య, పెరుమళ్ల భరత్, బొప్పని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోది పాలనలోనే దేశాభివృద్ధి - బొబ్బా భాగ్యారెడ్డి

గరిడేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

దేశాభివృద్ధికి మోది పాలన దిక్సూచిలా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి అన్నారు. మండలంలోని కాచవారిగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ప్రజాగోస బిజెపి బరోసా కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతు మోది పాలనలో గతంలో ఎన్నడు లేనివిధంగా దేశాభివృద్ధి సాధించిందని తెలిపారు. మోది పాలనతో ప్రపంచదేశాలన్ని నేడు భారతదేశంవైపు చూస్తున్నాయన్నారు. పేదలకోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తమ పథ కాలుగా చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలో కనుమరుగై పోతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం





ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈశ్రమ కార్డులు, ఆయుష్మానుభారత్ పథకాలను ఆయన వివరించారు. రైతులకు ఫసల్ భీమా పథకం, ఎరువుల సబ్సిడీ, ఉజ్వల గ్యాస్, జీవన్‌జ్యోతి పథకాలను వివరిస్తు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎత్తిచూపారు. ప్రస్తుతం గ్రామాల్లో జరు గుతున్న సిసిరోడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు ఇటువంటి ఎన్నో అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో హు జూర్‌నగర్ నియోజకవర్గ శక్తి కేంద్రాల అసెంబ్లీ కోఆర్డినేట్ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్, గరిడేపల్లి మండల అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, శక్తి కేంద్ర ఇన్‌చార్జీ జనిగల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు గూడెపు శివ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పూజ

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



విద్యార్థులు డిగ్రీ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్లితే నాగార్జునసాగర్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలోని విద్యార్థులు సోమవారం కళాశాల ఆవరణలో ఉన్నటు వంటి సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజనీకాంత్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## నభి, చాంద్‌పాషా, హనీసు, సయ్యద్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలకు లబ్ది చేకూరకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని శక్తి కేంద్రంలో 194, 195, 196, 223 బూత్‌లలో ప్రజా గోస – బిజెపి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి బైరగోని అశోక్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పులకరం భిక్షమయ్య, నీలకంఠం వెంకన్న, బెజవాడ నందగౌడ్, కిరణ్‌దాస్, కనకయ్య, గోన ప్రవీణ్‌రావు, దుబ్బ నరసింహ, చనగోని యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హజ్రత్ అబ్బాస్ దర్గాషరీఫ్ ఉరుసు ఉత్సవాలు

.మత సామరస్యానికి ప్రతీక

.ఓంశ్రీగిరి మాక్కా మహేశ్వర ఆలయాలు

చింతపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:

ప్రతి ఏటా జరిగే హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసును ఈ సంవత్సరం కూడా వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని చింతపల్లి మండల పట్టి కల్వకుర్తి మల్లేపల్లి హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ చైర్మన్ లయన్ కెవి. రామేష్ రాజు తెలిపారు. ఈ నెల 21వ తేదీ మంగళవారం నుండి 23వ తేదీవరకు దర్గా ఉరుసు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. మంగళవారం రాత్రి ఒంటెపై గంధంతో బాజాబజంత్రీలతో విద్యుత్ దీపకాంతులమధ్య ఊరేగింపుగా దర్గా ముత్తవల్లి జనాబ్ చాంద్ పాషా దర్గా వద్దకు చేరుకుని దట్టీలు(సంథల్) సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని





అన్నారు. అదేవిధంగా 22వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు, 38వ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, 23వ తేదీ గురువారం భక్తులచే చిరాకులు(దీపారాధనలు), న్యాజులు(కందూరులు)మొక్కుబడులు చెల్లించుకోవడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ,కార్యక్రమాలు తిలకించి అన్నప్రసాదాలు, స్వీకరించి స్వామివారి కృపకుపాత్రులు కావాలని వారు కోరారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఓంశ్రీగిరి మాక్కా మహేశ్వర దేవాలయంలో 20 వార్షికోత్సవ ఉత్సవాలు :దర్గాకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక నిలయంగా మత సామరస్యానికి ఆలవాలమై గుట్టపై కొలువై ఉన్న ఓంశ్రీగిరి మాక్కా మహేశ్వర స్వామి దేవాలయంలో 20 వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించనున్నారు. దేవాలయంలో శోడోపచార పూజులు,మూలమంత్రం, రుద్రావహనం,త్రికాల పూజలు, సర్వదేవాత ఆవాహన తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం తీర్థప్రసాద వితరణ ఉంటుందని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లీం బాయిబాయి అన్నట్లు అటు హజ్రత్ దర్గా, ఇటు మక్కా మహేశ్వరస్వామి ఆలయాలకు భారీగా భక్తులు హాజరవుతారు. ఇందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్, విద్యుత్, మున్సిపల్ తదిదర శాఖల అధికారులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా, సమస్యలు తలెత్తకుండా మంచినీరు, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లు చేపట్టి, అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని దేవుని కృపకు పాత్రులు కావాలని దర్గా యాజమాన్యం తెలిపారు.

# త్రికుటేశ్వరాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని శ్రీ త్రికూటేశ్వర ఆలయం, నారాయణగూడ శ్రీ విశ్వేశ్వర అన్నపూర్ణ సమేత భక్తాంజనేయ ఆలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఉత్సవ కమిటీ సభ్యులు పురోహితులచే పూర్ణ కుంబంతో మహిళా కోలాటాల మధ్య ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి పేరిట అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు లక్ష్మీశ్రీనివాస్, మల్లయ్య, ఎంపీపీ నెమ్మాది బిక్షం, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండ జానకిరాములు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

## అర్హత సాధించిన 1252 మంది అభ్యర్థులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి సూచించిన ఆదేశాల ప్రకారం పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్ ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈ నెల 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు గాను 4049 మంది అభ్యర్థులు హాజరు కాగా 1252 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ నియామక మండలి సూచించిన ఆదేశాల మేరకు ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యాధునిక పరికరాలు, సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి పారదర్శకంగా గ్రౌండ్ మొత్తం సీసీ కెమెరాల నిఘాలో అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, డిపివో సిబ్బంది, పీఈటీ టీచర్లు, సాంకేతిక నిపుణుల సహకారంతో ప్రశాంతంగా దేహదారుఢ్య పరీక్షలు పూర్తి చేశామని



పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 3 గంటల నుండి ప్రక్రియ మొదలుపెట్టి దేహదారుఢ్య పరీక్షలు పూర్తి అయ్యే వరకు అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మైదానంలో ఈవెంట్స్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి, పీఈటీ టీచర్లకు, టెక్నికల్ సిబ్బంది, మెడికల్ సిబ్బందికి, అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు, డిఎస్పీలు నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, వెంకటగిరి, మొగిలిలయ్య, రమేష్, సురేష్, ఏఓ మంజుభార్గవి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, మెడికల్ సిబ్బంది, డిపివో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను ఆదానీకి దోచిపెడుతున్న మోదీ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోదీ ఆదానీ సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టి రైతుల ఆదాయాన్ని తగ్గిస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్‌ఎస్‌ను స్థాపించడంతో మోదీకి భయం పట్టుకుందన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జెడిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడిగా చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2014 ఎన్నికలకు ముందు తెలంగాణ వ్యవసాయ రంగం ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ఇప్పుడు రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమని పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటున్న ప్రధాని మోదీ స్వంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా రైతులకు ఇప్పటికీ 7 గంటలకు మించి కరెంట్ ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ బ బిజెపి పార్టీ ద్వ ంద్వ విధానాలను ఎండగట్టారని, బిజెపి నాయకులు తేలు కుట్టిన దొంగల్లా తప్పించుకు తిగురుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీకి కెసిఆర్ భయం పట్టుకుందని తెలిపారు. కెసిఆర్‌ను నిలువరించడమే మోదీ పనిగా పెట్టుకున్నారని, గుజరాత్‌లో అన్నదాతలు కెసిఆర్ గురించి గొప్పగా చర్చించుకుంటున్నారన్నారు. దేశంలో మోదీని ఎక్కడికక్కడ అన్నదాతలు నిలదీస్తున్నారన్నారు. తెలంగాణలో కరెంట్ కోతలు తెచ్చేలా మోదీ గ్యాంగ్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో వ్యవసాయాన్ని విచ్ఛిన్నం చేసే



కుట్ర మోదీ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజల్లో చైతన్యం వచ్చి బిజెపి జెండాలను, కెసిఆర్‌ను విమర్శించే వాళ్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు 24 గంటల ఉచిత కరెంట్‌ను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి తెలంగాణ వ్యవసాయ విధానాన్ని, ఇరిగేషన్‌ను మెచ్చుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయంతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్‌కుమార్, కార్పోరేషన్ చైర్మన్లు తిప్పన విజయసింహారెడ్డి, దూదిమెట్ల బాలరాజుయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు వర్గాలకు చకిలం శ్రీనివాసరావు చేసిన సేవలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పేద, బడుగు బలహీనవర్గాలకు సర్దార్ చకిలం శ్రీనివాసరావు చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కుమారుడు పివి ప్రభాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో రామగిరి సెంటర్‌లో ఏర్పాటు చేసిన శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చకిలం శ్రీనివాసరావు స్ఫూర్తి ఎంతో బాగుంటుందని ఆయన ధైర్యసాహసాలు గొప్పవన్నారు. పివి నర్సింహారావుకు ఎంతో నచ్చిన రాజకీయ నాయకుడు చకిలం శ్రీనివాసరావు అని, ప్రజాధారణ కలిగిన నేత అన్నారు. ఎలాంటి దర్పం లేకుండా సాదాసీదాగా కనిపించడంతో పాటు ప్రజా సమస్యలపై ముందుండి పోరాడే మహానుభావుడు అన్నారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తి కలకాలం గుర్తుండిపోతారన్నారు. బడుగు బలహీనవర్గాల శ్రేయస్సుకు ఆయన చేసిన కృషి అజరామరమన్నారు. తన శిష్యులకు అద్భుతమైన విలువలు, నిజాయితీ నేర్పారని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. చకిలం అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ విలువలకు కట్టుబడి ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేశారని ఆయన మృతి చెంది 27 ఏళ్లు గడుస్తున్నా ప్రజల్లో ఆయనపై అబిమానం తగ్గలేదన్నారు. కమ్యూనిస్టుల పతనమే ధ్యేయంగా శ్రీనివాసరావు పనిచేశారని, నల్లగొండ నియోజక వర్గంలోనే కాకుండా ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ఆయన అభిమానులు పది వేలకు పైగా ఓట్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరునగర్ భార్గవ్,



పోత్నాక ప్రమోద్‌కుమార్, కొప్పోలు వెంకటేశ్వరరావు, కన్నారావు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, బర్రె జహంగీర్, అక్కిరాజు దుర్గాప్రసాద్, రాపోలు దత్త గణేష్, అరుణ్‌కుమార్, దేశ్‌ముఖ్, వినోద్‌రెడ్డి, రమణారావు, చామల శ్రీను, ఫిరోజ్, రంజిత్, బషీరుద్దీన్, పిల్లి రామరాజు, ఆలకుంట్ల మోహన్‌బాబు, పున్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



చండూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గాంధీజి విద్యాలయంలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులుగా ఒక్క రోజు పాత్రను సమర్ధవంతంగా నిర్వహించారు. సామాజిక ఇతివృత్తాలు, సమస్యలను ప్రదర్శన రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రి పాత్రలో వ్యవహరించిన కొమ్మనబోయిన మధు పట్టణంలో కాన్వాయ్‌తో పర్యటించి ఇందిరా గాంధీ, ప్రొఫెసర్ జయశంకర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి పాత్రదారి మధు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పూనుకున్నాని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరిపల్లి రామయ్య, సత్యనారాయణమూర్తి, వెంకట్రావ్, వినోద్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనా న్నరు

# ఇప్పర్తి గ్రామ ఉపసర్పంచ్‌గా ఆడెపు సైదులు ఎన్నిక

మునుగోడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో జానయ్య ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 8 మంది వార్డు సభ్యులకు గాను ఆరుగురు వార్డు సభ్యులు, సర్పంచ్ పాల్గొన్నారు. గతంలో ఉన్న ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం నెగ్గినందున ఉపసర్పంచ్ పదవి ఖాళీ అయినందున నూతన ఉపసర్పంచ్‌గా మొదటి వార్డు సభ్యులు ఆడెపు సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్‌రెడ్డి, సర్పంచ్ బొజ్జ సుజాత శ్రీను, వార్డు సభ్యులు ఆడపు సైదులు, బూడిద భారతమ్మ, ఈరటి రేణుక, వర్కాల నరేందర్, వర్ణాల రాంబాబు, బాకీ శ్యామల, పంచాయితీ కార్యదర్శి బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో ఇంటి వద్దకే పోస్టల్ సేవలు

మర్రిగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గత ఒకటిన్నర శతాబ్దంగా ప్రజా సేవలో నిమగ్నమై మన తపాలా శాఖ వివిధ రకాల స్కీములతో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు నడుం బిగించిందని అందులో భాగంగా ప్రజలు తపాలా శాఖకు చెందిన స్కీములను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించిందని సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎం. బుచ్చిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పోస్టాఫీస్‌కు రాకుండానే వారి ఇంటి వద్దనే ఆన్‌లైన్ ద్వారా పోస్టల్ ఖాతా కొరకు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ విధంగా ఖాతా ఓపెన్ చేయాలనుకునే వారు గూగుల్ ప్లే స్టోర్ నుండి పోస్ట్ ఇన్ఫో అనే అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని దాని ద్వారా వారి చిరునామా, ఇతర వివరాలు నమోదు చేసుకుని సర్వీస్ రిక్వెస్ట్ రిజిస్టర్ చేసుకోవాలని తద్వారా సర్వీస్ రిక్వెస్ట్ వచ్చిన వెంటనే సంబంధిత పోస్టల్ సిబ్బంది వారి ఇంటి వద్దకు అకౌంట్ ఓపెన్ చేసేందుకు అవసరమైన ధరఖాస్తు ఫారమ్ తీసుకుని వస్తారని తెలిపారు. ధరఖాస్తు పూరించడంలో సహకరించడంతో పాటు పూరించిన ఖాతా ధరఖాస్తు ఫారం, డబ్బులు వారి వద్ద నుండి సేకరించుకుని పోస్టాఫీస్‌లో అందజేస్తారన్నారు. పోస్టాఫీస్‌లో ఖాతా తెరచిన అనంతరం మీ ఇంటి వద్దకు వచ్చి ఖాతా బుక్ అందజేస్తారని తెలిపారు. మర్రిగూడ సబ్ పోస్టు మాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల ప్రజలు ఈ అవ

# కూలీలతో వెళ్తున్న ఆటో ఫల్టీ - పలువురికి గాయాలు

నిడమనూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రోజు వారీ కూలీలతో వెళ్తున్న ఆటో ఫల్టీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళా కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని బంగారు మైసమ్మ దేవాలయం సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శోభన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన పోలేపల్లి సైదమ్మ, ఈట గురమ్మ, మచ్చ అంజమ్మ, బొడ్డు రమణమ్మ, మచ్చ రాధిక, బొడ్డు కావేరి, గూడెపూరి కుమారి, మచ్చ లక్ష్మయ్య, మేకల వీరమ్మ, మచ్చ సైదమ్మలు ముకుందాపురం గ్రామానికి చెందిన గోలి శంకర్‌కు చెందిన ఆటోలో కనగల్ మండలం ఎం. గౌరారం గ్రామానికి కూలీ పనులకు వెళ్తుండగా బంగారు మైసమ్మ ఆలయ సమీపంలో ఆటో డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా ఆటోను అదుపు చేయలేకపోవడంతో రోడ్డు పక్కన బోల్తా కొట్టింది. ఆటోలో ఉన్న కూలీలు గాయపడగా వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మచ్చ సైదమ్మ కుమారుడి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఈద్గా నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన సీఐ వేణుగోపాల్‌రెడ్డి

నిడమనూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఈద్గా నిర్మాణానికి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని పటాన్‌చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ముస్లిం మైనార్టీ సోదరుల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సలీం పాషా, జానిమియా, ఇబ్రహీం, సయ్యద్ జానీ, మీరావలి, ఇబ్రహీం, అబ్దుల్ నభి, చాంద్‌పాషా, హనీసు, సయ్యద్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెలా జరిగే అమావాస్య జాతరకు తరలి వచ్చిన భక్త జనులకు యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవ కన్యకాపరమేశ్వరి నిత్యాన్న దానం ట్రస్ట్ మరియు వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ట్రస్టు స్థాపించిన నాటి నుండి కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా భక్తులందరికీ ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు మీలా సోమయ్య, రంగ శేఖర్‌లు తెలిపారు.కార్యక్రమంలో దాచెపల్లి రవి, శ్రీదేవి, నల్లగొండ గీత, శ్రీనివాస్,శ్రీనివాస్, సత్రం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగట్టు గ్రామనికి చెందిన బైరోజు వెంకటాచారి తల్లి ఇటీవలి మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజి సర్పంచ్ నేతకాని కృష్ణ ,జిల్లా పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి, ఆలయ మాజి చైర్మన్ పున్నరాజు యాదగిరిలు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ సంతాపాన్ని తెలిపి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారి వెంట చెర్వుగట్టు గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, యల్లారెడ్డిగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, వార్డు సభ్యులు కూకుట్ల ధనమ్మ చంద్రయ్య, గంట శేఖర్ , గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయిస్తున్నాడు

సంకినేని వెంకటేశ్వరరావు



ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను కేసీఆర్ దివాలా తియిస్తున్నాడని రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిదిలో మక్త కొత్తగూడెం గ్రామంలో ప్రజా గోస బీజేపీ భరోసా పాదయాత్ర కార్యక్రమాన్ని మాట్లడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం అందజేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేరుతోవాడుకుని తిరిగి ఏం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాదయాత్ర నిర్వహించి బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, సంద్యాల సైదులు, మన్మదరెడ్డి, అబీదు, వీరేందర్, గంగయ్య, మమతారెడ్డి, లింగయ్య, లింగరాజు, బెల్లంకొండ పర్వతాలు, మాదవరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే తపాలా సేవలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ప్రజలు పోస్టాఫీసు రాకుండానే వారి ఇంటివద్దనే ఆన్‌లైన్లో ద్వారా పోస్టల్ ఖాతా కొరకు నమోదు చేసుకోవచ్చని నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రవి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఉపతపాలా కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.ఈ నెల 20 నుండి 24 వరకు తపాలాశాఖ వారు దేశవ్యాప్తంగా పొదుపు ఖాతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ వారోత్సవాలలో భాగంగా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా వివిధ రకాల కొత్త ఖాతాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.గత ఒకటిన్నర శతాబ్దంగా ప్రజా సేవలో నిమగ్నమైన తపాలాశాఖ వివిధ రకాల స్కీములతో ప్రజలతో కొనసాగిస్తున్న సత్సంబంధాలకు తోడుగా వారికి మరింత చేరువయ్యేలా తపాలా శాఖకు చెందిన వివిధ పథకాలను ఆన్‌లైన్లో నమోదు చేసుకునే వెసులుబాటును కల్పించామని ఆయన తెలిపారు."పోస్ట్ ఇన్ఫో" అప్లికేషన్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను నమోదు చేసుకుంటే వారి వివరాల ప్రకారం ఖాతా తెలిచి పాస్‌బుక్కును వారి ఇంటివద్దనే అందజేస్తామని అన్నారు.ఇందుకు అదనపు రుసుము కూడా తీసుకోరని తెలిపారు.ఇప్పటికే ఖాతా ఉన్నవారు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ , మొబైల్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్లో రికరింగ్ డిపాజిట్, టైం డిపాజిట్, పిపిఎస్ ఖాతాలు చేసుకునే సదుపాయం కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.తమ ఖాతా సమాచారాన్ని ఈ -పాస్‌బుక్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.మరింత సమాచారం కోసం 18002666868 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఎస్‌పిఎమ్ పాపారావు, బిపిఎంలు సత్యం, పరమేశ్, శ్రీనివాస్ రెడ్డి, వాజిద్, శేఖర్, బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి' చేయూత'

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకన్న ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయిన విషయం తెలుసుకున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ సోమవారం వారి నివాసానికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నిత్యావసర సరుకుల అవసరాల నిమిత్తం 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట స్థానిక యువజన నాయకులు ఉన్నారు.

## గ్రామపంచాయితీల నిధులన్నీ కేంద్రానివే

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



గ్రామపంచాయితీల అభివృద్ధికి వస్తున్న నిధులన్నీ కేంద్రం నుండి వస్తున్నవేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో 141, 142 పోలింగ్ బూత్ కమిటీల శక్తి కేంద్రం ఇంచార్జ్ మునుకుంట్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బిజెపి భరోసా భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ఆయన రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కరోనా కష్టకాలంలో ప్రపంచంలోనే మొట్టమొదటి సారి వ్యాక్సిన్ ఇక్కడే కనుక్కొని దేశ ప్రజలకు ఉచితంగా అందజేసిన ఘనత మోడీదే నని అన్నారు.పేద ప్రజలకు అప్పటినుండి ఇప్పటివరకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నారని అన్నారు.గ్రామ పంచాయితీలలో నిర్మిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంతధామాలు లాంటివన్నీ కేంద్రం నుండి వచ్చిన నిధులతోనే అని అన్నారు.గ్రామీణ సడక్ యోజన కింద అన్ని గ్రామాలలో కూడా సిసి రోడ్ల ని నిర్మించారని అన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొరివి శంకర్, బూత్ అధ్యక్షుడు నడింపల్లి పార్ధసారధి, సీనియర్ సిటిజెన్ సెల్ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేశ్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి చేపూరి రాజు, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, కారాల శ్రీనివాస్, నల్గొండ నాగరాజు,ఏర్పుల చిన్న, కొప్పు శ్రీకాంత్, ముంత మల్లేష్, జి ంకల లింగస్వామి, లింగాల నవీన్, ఏర్పుల పరమేశ్, రాము , రాజేందర్, సతీశ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ ఆడపిల్లలకు కేసీఆర్ అండ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా లబ్ది పొందే ప్రతి ఆడపిల్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా అందిన ఆశీర్వాదమని నికరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేసి మాట్లాడారు.పేదింట ఆడపిల్లల వివాహం వారి తల్లిదండ్రులకు భారం కావద్దనే ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడిఓ,ఎంపిటిసిలు, సంబంధిత సిబ్బంది,స్థానిక నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకుని, ఆలేరు పట్టణ కేంద్రంలో 8 వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి సంతోష్ ఆధ్వర్యంలో భరత్‌నగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ సంఘం అధ్యక్షుడు మంత్రి



భాస్కర్, గుజ్జ అశోక, బాసాని ఉమాకాంత్, భరత్, బాలరాజు, ప్రశాంత్, చందు, రవి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆలయాల నిర్మాణానికి విరాళం


నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ఐదు గ్రామ దేవతల ఆలయాలను పున:నిర్మాణానికి గాను తన వంతు సహకారంగా రాశి రిఫ్యాక్టరీ యజమాని కొండ లక్ష్మయ్య 500 బస్తాల సిమెంటును విరాళంగా ఇచ్చారు.సోమవారం ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు తమ విరాళాన్ని అందజేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు లింగాల రాములు,సట్టు సత్తయ్య,సామ కొండల్ రెడ్డి, రాధారపు భిక్షపతి, పుల్లెంల అచ్చాలు గౌడ్, కొప్పు అంజయ్య, జనిగె నర్సింహ్మా, ఐతరాజు యాదయ్య, గోదాల వెంకట్ రెడ్డి, పుల్లెంల లింగయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

## -కొండపైనే స్వామి వారి తిరుకళ్యాణం



ప్రధానాలయం ప్రాంగణంలోనే స్వామి, అమ్మవార్ల తిరు కళ్యాణోత్సవం చేపట్టనున్నారు. ప్రధానాలయం ఉత్తర ప్రాంతంలోని వాయుదిశలో నిర్మించిన లిఫ్ట్, రథశాల ప్రాంతంలో కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. 28న రాత్రి 8 గంటలకు తిరుకళ్యాణోత్సవం జరుపనుండగా అదే రోజు ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకారం (హనుమత్ సేవ), రాత్రి 8 గంటల నుండి గజవాహన సేవ నిర్వహించనున్నారు. ఇందుకోసం 56 ఫీట్ల పొడవు, వెడల్పుతో ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కళ్యాణ మండపం ఎదురుగా ఉత్తర మాఢ వీధుల్లో 10 వేల మంది భక్తులు కూర్చునే విధంగా మండపం ఎదురుగా వసతులు కల్పించనున్నారు. వివిఐపీ, వీఐపీలతో పాటు కళ్యాణంలో పాల్గొనే భక్తులు, అర్చకులు, డోనర్స్‌లు, మీడియా కోసం ప్రత్యేక లాబీలు ఏర్పాటు చేయనున్నారు. భక్తులకు కళ్యాణ తంతు స్పష్టంగా కనిపించే విధంగా 8 ఎల్ఈడీ స్క్రీన్లను బిగించనున్నారు. స్వామి వారి క్యాణం చేయించుకునే భక్తులకు రూ.3వేలు టిక్కెట్ ధరను నిర్ణయించారు. కళ్యాణం అనంతరం దాతలకు శేష వస్త్రంగా ఒక ఉత్తరీయం, కనుము, అభిషేకం లడ్డూ, 2



వడలు ప్రసాదంగా ఇవ్వనున్నారు. గతంలో స్వామి వారి కళ్యాణం ఉదయం కొండకింద పాత హై స్కూల్ మైదానంలో నిర్వహించేవారు. పునర్నిర్మాణం అనంతరం ప్రధానాలయంతో పాటు ఆలయ మాఢ వీధులు విశాలంగా ఉండడంతో ఈ సారి బ్రహ్మోత్సవాలను కొండపైనే నిర్వహిస్తున్నారు.

**-కళ్యాణోత్సవంగా పాల్గొననున్న ప్రముఖులు**

స్వయంభూ ప్రధానాలయంలో ఈ నెల 28న రాత్రి 8న జరిగే కల్యాణ మహోత్సవంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు పాల్గొననున్నట్లు ఆలయ ఇంచార్జ్ ఈవో రామకృష్ణారావు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంకండ్ల జగదీష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి దంపతులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

**-కొండపైకి 10 నిమిషాలకో బస్సు**

బ్రహ్మోత్సవాలకు బస్సు మార్గంలో వచ్చే భక్తులకు ఆటంకం కలుగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్‌తో పాటు నల్లగొండ, వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఎక్కువగా వస్తారని అదికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ - సికింద్రబాబాద్ నుండి ప్రతి అరగంటకు గుట్టకు ఒక బస్సు ఉన్నదని, రాష్ట్రంలో వివిధ డిపోల నుండి కొండపైకి ప్రతి 10 నిమిషిలకు ఒక బస్సును అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే 4 బస్సులు కొండపైకి నడుస్తుండగా అదనంగా మరో 3 బస్సులను ఏర్పాటు చేయనున్నారు.

**-విష్ణు పుష్కరిణిలో చక్రతీర్థం**



ఆలయ పునఃనిర్మాణంలో మరో అద్భుత కట్టడం విష్ణు పుష్కరిణి, కొండపైకి క్యూ కాంప్లెక్స్ పక్కన రూ.5.3 కోట్లతో దీనిని నిర్మించారు. పొడవు 19 మీటర్లు, వెడల్పు 21 మీటరల వెడల్పుతో మండపంలో నిర్మించిన పుష్కరిణిలో చక్రతీర్థం స్నానం నిర్వహించనున్నారు. చక్రతీర్థం అనంతరం స్వామివారికి వినియోగించిన శుద్ధ జలాలను ప్రచారం రథంతో ఊరేగింపుగా వెళ్లి కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో కలుపుతారు. అనంతరం లక్ష్మీ పుష్కరిణిలో భక్తులకు పుణ్య స్నానాలను అనుమతినిస్తారు.

**-మాఢ వీధుల్లో అలంకార సేవలు**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా అలంకార సేవలు ఈ నెల 23న ఉదయం 9 గంటలకు మత్స్యాలంకారంతో ప్రారంభం కానున్నాయి. మార్చి 1న ఉదయం 9గంటలకు మహా విష్ణువు అలంకారంపై గరుఢ వాహనం సేవతో సేవలు ముగుస్తాయి. మొదటి ప్రాకార మండపంలో స్వామి వారి సేవలను అలంకరించనున్నారు. సేవలను ఉత్తర రాజగోపురం గుండా మాఢ వీధుల్లో ఊరేగిస్తారు. అక్కడి నుండి తూర్పు రాజగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన ఆస్థానం వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. అక్కడి నుండి దక్షిణ భాగం మాఢ వీధులు గుండా పశ్చిమ రాజగోపురం, ఉత్తర గోపురం నుండి సేవలను లోపలికి ప్రవేశింపజేస్తారు.

# క్షతగాత్రులకు అండగా నిలిచిన ఎంపిపి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో గాయపడిని వారిని అక్కు చేర్చుకుని అండగా నిలిచారు నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. సోమవారం నార్కట్‌పల్లి నుండి నల్లగొండకు వెళుతున్న సమయంలో రోడ్డు పనులు జరుగుతున్న స్థలంలో ముగ్గురు ప్రయాణీకులు ఒక ద్విచక్రంపై వెళుతుండగా వాహనం స్కిడ్ అవడంతో అందరూ కింద పడిపోవడం గమనించి వెంటనే ఆయన స్పందించి అక్కడే తన వాహనాన్ని నిలిపి గాయపడిన వారిని తానను అక్కున చేర్చుకుని తన సొంత వాహనంలో చికిత్సకు తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారిలో తీవ్ర గాయాలపాలైన ఒక మహిళ కూడా ఉన్నారు. రోడ్డుపై పనులు జరుగుతున్నందున వాహన చోదకులు కొంద జాగరూకతతో ప్రయాణం సాగించాలని ఆయన కోరారు. ప్రాణం అన్నింటికన్నా విలువైనదని, తమకోసం తమ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రయానం సాగించాలని ఆయన వాహన చోదకులను కోరారు.

# కాంగ్రెస్ కంచుకోటగా నల్లగొండను నిలిపింది శ్రీనివాస్‌రావు

**నల్లగొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లాను కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మార్చిన ఘనత చకిలం శ్రీనివాస్‌రావుదేనని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥చెరుకు సుధాకర్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్‌లు అన్నారు. నల్లగొండ మాజీ ఎంపి, ఎమ్మెల్యే చకిలం శ్రీనివాస్‌రావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నల్లగొండ పట్టనంలో రామగిరిలో గల చకిలం శ్రీనివాస్ రావు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డితో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చకిలం శ్రీనివాస్‌రావు మృతి చెందిన 15 సంవత్సరాల తరువాత కూడా పార్టీ పటిష్టంగా ఉందంటే అది ఆయన చలవే అని వారు కొనియాడారు. ఆయన స్పూర్తితో పార్టీ శ్రేణులంతా ముందుకు పోతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఆయన ఎల్లవేళలా అండగా ఉండి భరోసా ఇచ్చారని , ఈ స్పూర్తిని ఇలాగే కొనసాగించాలని కోరారు. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆదేశానుసారం జిల్లాలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బేగంపేట బిజెపి సమావేశంలో పాల్గొన్న సూదగాని హరిశంకర్ గౌడ్



**రాజాపేట ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సోమవారం శక్తి కేంద్ర ఇంచార్జ్ జెల్ల పరమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ కారయక్రమంలో మండల అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, నమిలె నాయకులు మేకల రమేష్, రేణికుంట ఉపసర్పంచ్ బూరుగు శేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బోగ కమలాకర్, బూత్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రసాద్, తులసి గణేష్, ప్యాట గణేష్, నాయకులు జెల్ల కరుణాకర్ గౌడ్, మెండు సంతోష్, జెల్ల సందీప్, పెంట కృష్ణహరి, నానెం సురేష్, తుర్కపల్లి మండల కార్యదర్శి బత్తుల అనిల్‌కుమార్, ఇబ్రహీంపూర్ బూత్ అధ్యక్షులు మేకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురంలో ఆర్యవైశ్యుల అన్నదానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘు నాథపురం గ్రామంలో ఆర్యవైశ్యులు అన్నదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద సోమవారం అమావాస్య అన్నదానాన్ని నిర్వహించారు. బిజ్జాల భాస్కర్ జ్ఞాపకార్ధం ఆయన చిన్న కుమారుడు నరేష్, కోడలు లావణ్య, మనుమరాడ్లు నాగకావయ, భాగ్యశ్రీలు అన్నాదానం చేపట్టా రు. వీరిని నిర్వాహకులు, గ్రామపెద్దలు అభినందించారు. అన్నదానం కార్యక్రమాన్ని రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉప్పల రమేష్, ఉప్పల సిద్ధిలింగంలు ప్రారంభించారు. రఘునాధపురం శాఖ అధ్యక్షులు గందె శంకర్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా గ్రామంలోని సభ్యులు పాల్గొన్నారు. తమ పెద్దల జ్ఞాపకార్ధంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు, ప్రతి అమావాసయకు అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటగా శ్రీవాసవి అమ్మవారికి ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

# ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బిర్రు శ్రీనివాస ఏకగ్రీవ ఎన్నిక

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం ఫోటో గ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గం సోమవారం ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌర వాధ్యక్షులుగా పెంట రామకృష్ణ, అధ్యక్షులుగా బిర్రు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చాట్లపల్లి సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా పదీర్ పాండు, కోశాదికారిగా ఎలగందుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా లోక సాయి, మదూరి సురేష్, బూడిద నరేష్ లను ఎన్నుకుని చేనేత శాలువతో నూతన పాలకవర్గాన్ని సత్కరించారు. ఫోటో గ్రాఫర్ల సమ్యలను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## రాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### -పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

గుండాల (ప్రభాతవార్త):

సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి రాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆయన గుండెపోటుతో చనిపోయిన రాజు మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. జిల్లా కాంగ్రెస నాయకులు వీరసర యాదగిరి గౌడ్, నాయకులు లింగాల బిక్షం, పి.యాదలక్ష్మి, ఏలూరు రామ్‌రెడ్డి, కొర్ర నరేష్, పొన్నగాని నారాయణ, కానుగు బాలరాజు గౌడ్, మహేందర్, కెమిడి అనిత, గూడెం కుమార్, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, గోల్కొండ కృష్ణయ్య, పొన్నగాని అంజయ్య, బూడిద ఉప్పలయ్య, బింగి నగేష్, బత్తిని స్వామి, డాక్టరు వెంకన్న, అన్నెపర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## డిసిపిని కలిసిన లాంబడి పోరాట సమితి

బొమ్మలరామరం (ప్రభాతవార్త):

యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా వచ్చినటువంటి డిసిపి రాజేష్ చంద్రని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, ఈ కార్యక్రమంలో భూక్యా సంతోష్ నాయక్ మాట్లాడుతూ.. డిసిపితో జిల్లాలో పలు సమస్యల మీద, అలాగే గిరిజనులపై జరిగే దాడులను అన్యాన్ని అరికటాటలని, అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యలు పరిష్కారిస్తామని అందరికీ సమాన న్యాయం అందేలా చూస్తామని డిసిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, ఎలహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరినాయక్, జిల్లా వర్కింగన ప్రెసిడెంట్ శేఖర్‌నాయక్, యూత్ జిల్లా



నాయకులు రమేష్‌నాయక్, మండల అధ్యక్షులు వెంకటనాయక్, గణేష్‌నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు ఇంటింటికి చేరవేయాలి

### : హరిశంకర్ గౌడ్

ఆలేరు (ప్రభాతవార్త):



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తునన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి చేరవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్ పిలుపునిచారు. సోమవారం ఆలేరు మండల కేంద్రంలో రాఘవపురం గ్రామంలో జరిగిన ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఇచిచన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆరన విఫలమయ్యారని, ఆయన పాలన నిజాం, తుగ్లక్ పాలనను గుర్తు చేసేలా ఉందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు దుసరి రాఘవేంద్రరావు, శక్తి కేంద్రాల ఇంచార్జ్ పారుపల్లి కృష్ణహరి, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్, బూత్ అధ్యక్షులు మెకల శ్రీనివాస్, గిరాబోయిన పరుశరాములు, పిక్క మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ అని మోసం చేస్తున్న కేసీఆర్

తుర్కపల్లి (ప్రభాతవార్త):

బంగారు తెలంగాణ అని చెప్పి తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నాడని టీపీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా తురకపలిలన మండలం గందమల్ల, ఇంద్రనగర్, శ్రీనివాస్‌పూర్, కొండాపూర్, గోపాల్‌పూర్, తిర్మలపుర్ గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తనని, రైతులకు, కౌలు రైతులకు ఎకరాంకు పదిహేను వేలు పెట్టుబడి సహాయం చేస్తానని, గ్యాస్ సిలిండర్ ఐదువందలకే అందిస్తామని, పండించిన పంటలన్నిటిని మద్దతు ధరతో కొంటమని, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, అర్హులైన అందరికీ పెన్షన్లు అందజేస్తామని, రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోద రాహుల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, యాదగిరి గుట్ట మండల పార్టీ అధ్యక్షుడు బలరాజు,



ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్ బాబు, మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చేతన్యా మహేందర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు గద్దమిది నిఖిల్ గౌడ్, నాయకులు బోరెడ్డి హనుమంతరెడ్డి, సోమల్ల వెంకటేష్, రాజేష్‌నాయక్, ఆకుల సతీష్, కొన్ని దుర్గాసులు, సింగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉచిత వైద్యం కోసం రోగులను ఆర్‌విఎం ఆసుపత్రికి తరలింపు

ఆలేరు (ప్రభాతవార్త):

ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గతవారంలో ఆర్‌విఎం ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు అనంతరం కొంతమంది రోగులను మెరుగైన వైద్యం కోసం ఆర్‌విఎం ఆసుపత్రి వైద్య సిబ్బంది రోగులకు ఉచిత వైద్యం అందించడానికి వారి వాహనంలో కొంతమంది రోగులను ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్ జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు తోట మల్లయ్య, శక్తి కేంద్రం ఇంచార్జ్ జూల శ్రీధర్, ఎగ్గిడి ఆంజనేయులు, బందెల సుభాష్, జూకంటి సంపత తదితరులు పాల్గొన్నారు.

# సాగునీళ్ల కోసం తప్పని ముష్టి యుద్ధాలు



గుండాల (ప్రభాతవార్త):

నోటి కాడికి వచ్చిన పంటలను కాపాడుకోవాలనే తపనతో సాగునీటి విడుదల కోసం గుండాల రైతులు ముష్టి యుద్ధాలకు దిగాల్సిన పరిస్థితి దాపురించింది. పచ్చని పంటలకు సాగునీరు అందించాల్సిన నవాబ్ పేట రిజర్వాయర్ నిండుకుండలా తలపిస్తున్న గుండాల మండలానికి సాగునీరు రానివ్వకుండా రిజర్వాయర్ సమీపంలోని గ్రామాల రైతులు అడుకుంటున్నారు. ఇదే విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ రైతాంగం సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్న సమస్యకు పరిష్కారం నోచుకోవడం లేదు. అసలే వ్యవసాయ రైతన్నకి విద్యుత్ కోతలతో చిరుపొట్టదశకు వచ్చిన పచ్చని పంట పొలాలు బీటలువారి ఎండిపోతున్నాయి. అయినా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా గుండాల వ్యవసాయ రైతాంగానికి సాగునీటి వనరులను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నవాపేట రిజర్వాయర్ నుంచి సాగునీరు వచ్చేలా గుండాల మండలం వరకు సాగునీటి కాలువలను తవ్వించారు. రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి సాక్షాత్తు అప్పటి సాగునీటి మంత్రి తన్నీరు హరీష్‌రావు గత ఆరేళ్ళ క్రితం విడుదల చేశారు. ఏండ్లు గడిచిపోతున్న గుండాల మండలంలోని చెరువులు, కుంటలు నింపేందుకు ప్రక్క ప్రణాళికలతో సాగునీటి కాలువలను నిర్మాణం చేయక పోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లుగా వృధాపోయే పరిస్థితి సైతం లేకపోలేదు. ప్రతి సీజన్లో సాగునీటి కొరత ఏర్పడి వ్యవసాయ రైతాంగం రోడెక్కి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్న శాశ్వత పరిష్కార మార్గం చూపించాల్సిన అధికార యంత్రాంగం దాటవేసే ధోరణితో అవలంబిస్తున్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేస్తే మండలంలోని కొమ్మాయిపల్లి, వెల్మజాల, అనంతారం, సుద్దాల, బ్రహ్మణపల్లి, రామారం, సీతారాంపురం, మాసాన్‌పల్లి, మరిపడిగ, రంగాపురం, గుండాల, నూనెగూడెం, తురకలశాపురం, పెద్ద పడిశాల, వస్తా కొండూరు, బండ కొత్తపెల్లి గ్రామాల్లోన్ని చెరువులు, కుంటలు నిండే అవకాశాలున్నాయి. ఫలితంగా వ్యవసాయ బోరుబావుల్లో భూగర్భజలాలు పెరిగి అన్నదాతలకు సాగునీటి వనరులు పుష్కలంగా లభించే అవకాశాలు ఉన్నాయి. నిండుకుండలా రిజర్వాయర్‌లో నీళ్ల ఉండి. తమ పంట పొలాలను కాపాడుకోలేని దుస్థితి నెలకొన్న కనీకరం చూపే నాధుడే కరువయ్యారు. ఇప్పటికే కాల్వ నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేయడంతో



కొన్ని గ్రామాల్లో గడ్డి మొలిచే పరిస్థితి నెలకొన్న పక్క మరమ్మతులు చేపట్టడానికి నిధులు లేమి సమస్యలు వెంటాడుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీరు గుండాల మండలానికి రాకుండా దేవరప్పుల, వడిచర్ల, సింగరాజుపల్లి, చిన్నమదూరు, కడవెండి సీతారామాపురం, నీర్మాల తదితర గ్రామాల రైతులు అడుగడుగునా సాగునీరు రాకుండా దారి మళ్లిస్తున్నారు. ఈ సమస్య నుంచి శాశ్వతంగా తమను గట్టెక్కించాలని గుండాల మండలంలోని వ్యవసాయ రైతాంగం పార్టీల తారతమ్యం లేకుండా మండలానికి వచ్చే అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న సమస్య మాత్రం తీయడం లేదని పలు గ్రామాల అన్నదాతలు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రిజర్వాయర్‌ను ఏ లక్ష్యంతో నైతే కోట్లు వెచ్చించి నిర్మించారో అదే లక్ష్యంతో వ్యవసాయ రైతాంగానికి సాగునీరు అందించి కర్షకుల కన్నీళ్లు ఏ మేరకు తుడుచుతారు వేచి చుడాల్సిందే.

# ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే ప్రజా గోస-బిజెపి భరోసా

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన పాలకులు; బిజెపి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్

రామన్నపేట, ఫిబ్రవరి20 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను తెలుసుకోవడానికే 15రోజుల పాటు ప్రజా గోస-బి.జె.పి భరోసా యాత్రను తలపెట్టినట్లు బి.జె.పి జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక రహదారి బంగ్లా ఎదుట ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాభివృద్ధి కోసమే పార్టీని మారానని చెప్పుకుంటున్న ఇక్కడి ఎమ్మెల్యే ప్రజా సంక్షేమాన్ని విస్మరించాడని, ఇంత వరకు డబుల్‌బెడ్ రూం ఇండ్లకు కనీసం భూసేకరణ కూడా చేయలేక పోయాడని ఆరోపించారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వ భూనిర్వాసితులకు నేటికీ పరిహారం ఇవ్వలేక పోయాడని, వెల్లంకి నుండి చౌటుప్పల్‌కు ప్రధాన రహదారి పూర్తిగా చెడిపోయి ప్రమాదకరంగా మారినా పట్టించుకున్న వారే కరువయ్యారని విమర్శించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మారుస్తానన్న హామీ ఇంత వరకు నెరవేరలేదని, నూతన పెన్షన్లు మంజూరు చేయకపోగా ఉన్న పెన్షన్‌లను సక్రమంగా ఇవ్వడం లేదని, రైతుబీమా ఇవ్వడం లేదని మండిపడ్డారు. బి.జె.పి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని 11000 కేంద్రాలలో పార్టీ కార్నర్ సమావేశాలు తలపెట్టనున్నట్లు, డబుల బెడ్‌రూంలు కాకుండా పక్కా ఇళ్లను నిర్మించి అర్హులైన వారికి పంపిణీ చేయనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ సమావేశాలకు తరలి వస్తూ అనేక సమస్యలను ఏకరువు పెడుతున్నారని చెప్పారు. బి.జె.పి అధికారంలోకి రాగానే కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్యం, ఉచిత విద్యను అందించనున్నట్లు, ఉచిత విద్యను ఉన్నత విద్యకే పరిమితం చేయకుండా ప్రాథమిక స్థాయి నుండే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బి.జె.పి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెకంటి



మొగులయ్య, జిల్లా నాయకులు శేపూరి రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ, జిల్లా కార్యదర్శి గర్దాసు సురేష్, నాయకులు కట్టా యాదయ్య, వనం అంజయ్య, యాదాసు లక్ష్మణ్, శానగొండ మల్లికార్జున్, ముగ్గు నర్సింహా, దోగిపర్తి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా లబ్ధిపొందేందుకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల స్వీకరణ

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ తెరపైకి తెచ్చారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని నవజీవన్‌స్కూల్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అర్ధనగ్నంతో చెవిలో కాలిఫ్లవర్ పెట్టుకొని డప్పుకులు కొట్టుకుంటూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసి చేసేందుకు కెసిఆర్ కుట్ర చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధిపొందేందుకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల దరఖాస్తులు స్వీకరణ చేస్తున్నారన్నారు. పట్టణ శివారులో కేవలం 540 మాత్రమే నిర్మించారని, ఇప్పుడు వేలాది దరఖాస్తులు వస్తున్నాయని, ఎంతమందికి ఇల్లు పంచుతారని ప్రశ్నించారు. 9ఏళ్లకాలంలో అమలు కానీ హామీలను ఒకేసారి అమలు చేస్తున్నట్లు ప్రజను మభ్యపెడుతున్నాడన్నారు. ఆయా ప్రాంతాల్లో గ్రామాల్లో తక్కువ ఇండ్లు నిర్మిస్తున్నారని అక్కడ ఉన్న పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఎప్పుడు ఇస్తారన్నారు. ప్రజల చెవిలో పూలు పెట్టి కెసిఆర్ మోసం చేస్తున్నాడని ప్రజలు గమనించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కటి హామీ అమలు నోచుకోలేదని, రైతులకు లక్షరూణమాఫీ పూర్తి చేయాలని, ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతుబంధు పథకం వర్తింప చేయాలని, అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలగాని వెంకటేష్‌గౌడ్, హరిప్రసాద్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు..

## -మన ఊరు-మన బడి ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన

### -బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని అక్కంపల్లి పునరావాస కేంద్రంలో మన ఊరు-మన బడి మొదట విడత కార్య క్రమం కింద చేపట్టనున్న పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసేయందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం






చేశారు.మన ఊరు-మన బడి క్రింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలు మాదిరిగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు.మూడు సంవత్సరాల్లో ప్రతి పాఠశాలను బాగు చేయాలన్నదే తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు, తెలంగాణలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఎసిఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మ,ఎంపిడివో మోహన్‌రెడ్డి,ఎంఈవో తరి రాములు,స్థానిక సర్పంచ్ కల్గూరి శ్రీనివాస్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి తోటకూరి పరమేష్,బీసీసెల్ మండల అధ్యక్షులు బోడ్డుపల్లి మహేందర్, ఎంపీటీసీ మద్దిమడుగు కళమ్మకర్నయ్య, సీఎస్ పాండేష్ చైర్మన్ గోలి యాదగిరి, మండల నాయకులు లచ్చిరెడ్డి, మాదనూద కర్‌గౌడ్,జగ న్,కొండల్,అచ్యుతకుమార్,శ్రీనివాస్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి వివిధ గ్రామాలైన సింగారెడ్డిపాలెం, అనంతారం, పొట్లపహాడ్, అన్నారంబ్రిడ్జి, నాగులపాటి అన్నారం, నారాయణగూడెం, నాగులపహాడ్, అనాజీపురం గ్రామాలు సీసీ రోడ్లకు, దోసపహాడ్ గ్రామంలో గ్రామపంచాయితీ భవనానికి అన్ని గ్రామాల సీసీ రోడ్లకు కోటి 65 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో శంకుస్థాపన చేశారు. సుడిగాలి పర్యటన నిర్వహించి మాట్లాడుతూ అభివృద్ధి లో తెలంగాణ రాష్ట్ర దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదనిఅనంతరం గ్రామంలో మూసి నీటిని చివరి భూములకు అందించాలని రైతులు వినతి పత్రం అందించగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన మహిళలు ఉచిత విద్యుత్ అని చెప్పి అధికారులు బిల్లు వేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆర్డీవో రాజేంద్రకుమార్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పిటీసీ



మామిడి అనిత అంజయ్య, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, ఆయా గ్రామాల సర్పంచులు షేక్ షరీపుద్దీన్, భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమణ దేవయ్య, కోటమ్మ సత్యనారాయణ, మండలి మల్లయ్య పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్, నల్గొండ క్రైం, మునుగోడు, మునుగోడు రూరల్.
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364